

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 21 సెప్టెంబర్ 2025

పేజీలు 15


## ఎమ్మెల్యే సారూ.. పరిశీలించి.. నిరుపేదలకు

# న్యాయం చేయండి

ఎమ్మెల్యేకు కొంతమంది తప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చి తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన నష్టం చేస్తున్న వైనం..

### గత ప్రభుత్వంలో కబ్జాలు చేసిన వారికి నేడు కూటమి నాయకుల అండ

// శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ //

శ్రీ కాళహస్తి నియోజకవర్గంలో రాజకీయాలు పరిశీలిస్తే తెలుగుదేశం, వైయస్సార్ పార్టీలు ఒకరిపై ఒకరు కక్షలు, కార్పోణాలు సాధించుకునే వ్యవహారాలు మొదలుపెట్టారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో 2004 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఎస్సి.వి.నాయుడు పదివేల మందికి శ్రీకాళహస్తి పట్టణం మురికి వాడలలో నివసించే నిరుపేదలకు ఇంటి నివాస పట్టాలు ఇప్పించి, ఇందిరమ్మ హౌసింగ్ రుణాలు ఇప్పించడం జరిగింది. అదే సమయంలో శ్రీకాళహస్తి పట్టణం దినదిన అభివృద్ధిని చూసి రాజీవ్ నగర్ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణం కొరకు పార్కులు షాపింగ్ కాంప్లెక్స్‌లు, స్మశాన వాటికలు కొరకు స్థలాలు, ప్రభుత్వ అవసరాలకు భూములు కేటాయించడం జరిగింది.

ఆ తర్వాత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ప్రభుత్వ స్థలాలను కాపాడి ఇల్లులు నిర్మించని వారిని గుర్తించి సుమారు మూడువేల పట్టాలు ఖాళీ స్థలాలు గుర్తించి రద్దు చేయించడం జరిగింది. ఆ ఖాళీ స్థలాలను పేదవారిని గుర్తించి నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత వైయస్సార్ పార్టీ పరిపాలనలో బియ్యపు మధుసూదన్‌రెడ్డి సైన్యం దోసిన కాడికి దోచుకొని విక్రయాలు జరిపారు.

5లో



## వైసిపి ప్రభుత్వంలో పరకామణిలో

# 100 కోట్ల చోరీ..

- రవికుమార్ చోరీ చేసిన సమయంలో టిటిడి చైర్మన్‌గా భూమన...
- పరకామణి చోరీ ఘటనపై హైకోర్టు సీరియస్..
  త్వరలో పరకామణి చోరీ కేసులో
  అప్రూవర్ గా మారబోతున్న ఓ అధికారి...
- సిఐడి చేత విచారణ జరిపితే నిజా నిజాలు బయటికి వస్తాయి...
- టీటీడీ బోర్డు మెంబర్లు భాను ప్రకాష్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి..

వివరాలు 4లో




## తిరుపతి, రాజమండ్రి మధ్య

# కొత్త విమాన సర్వీసు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని రాజమండ్రి, భారత ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి మధ్య ప్రయాణ దూరం మరింత సంక్షిప్తం అయిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. అల్లయన్స్ ఎయిర్ సంస్థ ఈ అక్టోబర్ 1 న తొలి విమానంతో ఈ మార్గంలో సేవలు ప్రారంభించనుందని తెలిపారు. ఇందుకు సంబంధించి మిగతా 2లో..



5 లో

## సమైక్యతకు చిహ్నంగా..

# జెండా పండుగ నేడే

### సర్వాంగ సుందరంగా పట్టణం

**గూడూరు, మేజర్‌న్యూస్** భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా సంబరంగా జరుపుకునే దసర పండుగ గూడూరులో ప్రతిష్మాత్మకంగా నిర్వహణకు స్థానికులు ఏత్సాహంగా ఏర్పట్లు చేసున్నారు. ఆదివారం రాత్రి జెండా (ఆంజనేయ స్వామి) ఆవిష్కరించి పట్టణ పుర వీధుల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.



## ప్రతి పిహెచ్‌సీలో గర్భిణుల వివరాలు

# తప్పక నమోదు చేయాలి

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్.** పునరుత్పత్తి మాతా శిశు ఆరోగ్య సేవల పైన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలకే తప్పక చేయాలని తెలిపారు. మిగతా 5లో..

# పెండింగ్ డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



## - డిస్కం జేఏసీ చైర్మన్ దేవేంద్ర రెడ్డి

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** పెండింగ్లో ఉన్న డిమాండ్స్ ను పరిష్కరించే విధంగా తక్షణం మేనేజ్మెంట్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని డిస్కం జేఏసీ చైర్మన్ వి.దేవేంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గతంలో మేనేజ్మెంట్ కార్మిక సంఘాలతో కుదుర్చుకున్న ఎంవోయూ ప్రకారం తాము డిమాండ్స్ను అడుగుతున్నామే తప్ప..ఇందులో వేరే ఉద్దేశం లేదన్నారు.డిస్కం వైస్ చైర్మన్ జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ అసెంబ్లీలో విద్యుత్ ఉద్యోగుల కష్టాలను నేరుగా చెప్పడం జరిగిందన్నారు.సీఎం దృష్టికి మేనేజ్మెంట్ వారు విద్యుత్ కార్మికుల కష్టాలను, బాధలను, బాధ్యతలను గతంలో జరిగిన పిఆర్సి నష్టాలను అలాగే తగిన విద్యార్థులు కలిగిన ఉద్యోగులకు కన్వర్షన్స్ ఇవ్వక పోవడం వల్ల, ఇటువంటి న్యాయబద్ధమైన డిమాండ్స్ను తెలియజేయనందువల్లే తమకు ఈ కష్టాలు వచ్చాయని వాపోయారు. ఇప్పటికైనా తమ సమస్యలను మేనేజ్మెంట్ వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిస్కం కన్వీనర్ మురళీధర్, రీజనల్ చేసి చైర్మన్ వెలకటూరి గోపి, కన్వీనర్ ఎలుమలై, వైస్ చైర్మన్ ఐ.. సుబ్రహ్మణ్యం,కార్తీక్, దామోదర్ రెడ్డి మునస్వామి,మునుసుందరం, నందగోపాల్, చంద్రశేఖర్ నాయుడు, బాలకృష్ణ, మోహన్, యశ్వంత్, వేణుగోపాల్ తో పాటు పెద్ద ఎత్తున విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలి

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్

**నగరి, మేజర్ న్యూస్:** ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ఆశ యూనియన్ నాయకురాళ్లు పవిత్ర రాజేశ్వరి అధ్యక్షతన నగరి ఆర్డీవో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రజలని వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరంగా అప్రమత్తం చేస్తూ గర్భవతులను మరియు ఇతర కారణాల వలన అనారోగ్యంగా ఉన్నవారిని పర్యవేక్షిస్తూ పనిచేశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరం ఇప్పటికైనా గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు




ఆశలు చేయి పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ మేము అధికారం వచ్చిన వెంటనే వేతనాలు పెంచుతామని చెప్పి అధికారం వచ్చే 18 నెలలు కావస్తున్న ఇంతవరకు ఆశా వేతనాలకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడం బాధాకరం ఈ శాసనసభ సమావేశాలు సందర్భంగా ఆశాలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామలై మాట్లాడుతూ మేము నిరంతరం ప్రజల్లో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమాలని కింది స్థాయికి తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాము అలాంటి మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు సెలవులు కూడా లేవు కావున మాకు మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులకు వర్తించే విధంగా వేతనాలతో కూడిన సెలవు దినాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న లేప్రసి టి బి అలెవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఆర్డీవో గారు మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆజా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చందామరై నాయకులు పవిత్ర విజయలక్ష్మి రాజేశ్వరి హంస వెంకటమ్మ రేణుక గీత నగోమి ఏఐటీయూసీ నాయకులు మహేంద్ర యేసయ్య పాల్గొన్నారు.

## తిరుపతి రాజమండ్రి మధ్య కొత్త విమాన సర్వీసు

మొదటిపేజీ తరువాయి

షెడ్యూల్ ను విడుదల చేశారు. ఏటీఆర్ 72 విమానం ఉదయం 09:25 గంటలకు తిరుపతి నుండి రాజమండ్రి చేరుకుని, తిరుగు ప్రయాణాన్ని ఉదయం 10:15 గంటలకు ప్రారంభిస్తుందని, అక్టోబర్ 2 నుండి ప్రతీ వారం మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో సేవలు ఉంటాయి. కొత్త సమయాల ప్రకారం ఉదయం 09:25కు తిరుపతి నుండి రాజమండ్రికి విమానం బయలు దేరి, ఉదయం 09:50కు తిరుగు ప్రయాణం సాగుతుంది. ఈ కొత్త ఎయిర్ కనెక్టివిటీ ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వెళ్లే అనేక మంది భక్తులకు ఉపయోగపడనుంది. ఈ సర్వీసు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు “కనెక్టెడ్ ఆంధ్రప్రదేశ్” ఆలోచనకు అనుగుణంగా ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఇంత మంచి సర్వీసు ప్రారంభించిన అల్లయన్స్ ఎయిర్‌కి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఇంకోవైపు తాజా సర్వీసు ప్రారంభం పట్ల ఇటు రాజమండ్రి, అటు తిరుపతి వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబునాయుడు, రామ్మోహన్ నాయుడు కృషికి ధన్యవాదాలు తెలిపారు.

## యువతి అదృశ్యం ఎఫ్ఐఆర్ నమోదు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఏటవాకిలి పంచాయతీ పత్తిమ గారి పల్లి గ్రామానికి చెందిన టి సుబ్రమణ్యం కుమార్తె నీరజ(19) శుక్రవారం మధ్యాహ్నం నుండి కనబడడం లేదని తల్లి లక్ష్మీదేవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీఐ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## టీటీడీకి ఎలక్ట్రిక్ స్కూటర్ విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన బిగాస్ ఆటో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శనివారం రూ. 1.10 లక్షలు విలువైన బిగాస్ ఎలక్ట్రిక్ స్కూటర్ను టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట ఏఈవో మోహన్ రాజుకు ఆ సంస్థ ఆర్ఎస్ఎం కె.రామారావు స్కూటర్ తాళాలు అందించారు.



## పిల్లలలో స్థూలకాయం నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** పిల్లలలో స్థూలకాయం నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి పులిచెర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వాణిశ్రీ దేవి తెలిపారు. గర్భవతులు చెక్కెర, నూనె వంటి పదార్థాలు వాడకాన్ని తగ్గిస్తే పిల్లలలో స్థూలకాయం రాదన్నారు. రొంపిచెర్ల మండలం లోని వంకిరెడ్డి గారి పల్లి అంగన్వాడీ కేంద్రం నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నపిల్లలు, శిశువులు, గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం, వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్సలు, మందులు వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శిరీష, అంగన్వాడీ కార్యకర్త హైమావతి, అంగన్వాడీ ఆయా భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాలను గుర్తించాలి : సిపిఓ శ్రీనివాస్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** మార్గదర్శులను, బంగారు కుటుంబాలను గుర్తించాలి అని సిపిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలోస్వర్ణాంధ్ర - పి 4 పై జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా సీపీవో మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టనర్ షిప్ బాగస్వామ్యంగా, సమాజంలోని అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను సహాయం చేయగలిగిన స్థాయిలో ఉన్న కుటుంబాలతో అనుసంధానించి ఆయా పేద కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించి వారిని పేదరికం నుండి పైకి తీసుకువచ్చేలా ప్రోతసహించే కార్యక్రమమే పి 4. ఈ జిల్లా స్థాయి కార్యక్రమానికి ప్రతి మండలం, మనిసిపాలిటీ నుండి 10 మంది చొప్పున జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది, అలాగే 5 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్స్ ని ఎంపిక చేసి వారికి ఏపీఎస్ డి పి ఎస్ సిబ్బంది విజయవాడ వారి ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమానికి డి ఈ అండ్ ఎస్ ఓ వారి సిబ్బంది, అందరు డి వి ఏపి, సి వి ఏపీ యూనిట్ సిబ్బంది అలాగే నియోజకవర్గ ప్రత్యేక అధికారులు అయిన జడ్పీ సీఈఓ, పిడి,ద్వామా డిపిఓ జియం, డి ఐ సి అండ్ సిపిఓ తదితరులతో పాటుజిల్లా అర్థ గణాంకాధికారి పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### - డిఆర్డిఏ పిడి శ్రీదేవి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు జిల్లా సమాఖ్య ఆవరణలో మొక్కలు నాటి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల శుభ్రత లో పాల్గొని పచ్చదనముతో నిండిన ఆంధ్రప్రదేశ్ దిశగా కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం తో పాటు కలుషితం కానీ నీటిని అందించాలంటే మొక్కలు నాటడంతోపాటు భూగర్భ జలాల పెంపుకు అందరూ పాటుపడాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని గుర్తించి ఈ దిశగా తమ వంతు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవికుమార్, ఏపీఎంలు హేమ పలువురు జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## యాత్రికులతో ట్యాక్సీ స్టాండు డ్రైవర్లు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి : సిఐ

**రేణిగుంట, మేజర్ న్యూస్:** రేణిగుంట బస్టాండ్, రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్, సుమో స్టాండ్ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన రేణిగుంట సిఐ జయచంద్ర. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో జరగబోయే బ్రహ్మోత్సవాలు నిమిత్తం దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు విచ్చేస్తుంటారు. విచ్చేసిన భక్తుల పట్ల డ్రైవర్లు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి అని సూచించారు. అంతేకాకుండా యాత్రికులపై అధిక చార్జీలు వసూలు చేయరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు కలిగించరాదని సూచనలు జారీ చేశారు. భక్తుల పట్ల ఎవరైనా కానీ అనుచితంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం: ఐసిడిఎస్ సూపర్‌వైజర్



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** పౌష్టికాహారం తీసు కుంటే బాలికలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీ ఎస్ సూపర్వైజర్ ఎన్ కవిత పేర్కొన్నారు. పౌష్టి కాహార మాసోత్సవాల కార్యక్రమం లో భాగంగా మండలంలోని బురదగాలి కొత్తపాలెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ జంక్ ఫుడ్ తినడంతో గ్యాస్, క్యాన్సర్ వ్యాధుల బారినపడతారన్నారు. రాగులు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. తద్వారా రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించచ్చన్నారు. ఫలితంగా వ్యాధులకు దూరంగా ఉండచ్చన్నారు. పౌష్టికాహారంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరోగ్యంగా ఉంటామన్నారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత, పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, తల్లి దండ్రులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## వాకాడులో పారిశుద్ధ్యం పనులు



**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడులోని ఎస్సీ బాలుర గురు కుల పాఠశాల ఆవరణం, ఎస్సీ కాలనీ, ప్రభుత్వ కార్యాల యం ఆవరణంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాసులు పరివేక్షణలో శానిటేషన్ సిబ్బంది చేత పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. వాకాడు గురుకుల పాఠశాల వెలుపల భాగంలో చెత్త చెదారం పేర్కొని ఉన్న క్లాప్ మిత్రాల చేత పరిశుభ్రత చేయించారు, ఎస్సీ కాలనీ, అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో వ్యర్థ పదార్థాలను శుభ్రం చేయించి, బ్లీసింగ్ పనులు చేపట్టారు, ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీని వాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్ర మంలోని భాగంగా శానిటేషన్ పనులు నిర్వహించి పలు ఏరియాలో చెత్తాచెదారంను తొలగిం చడం జరిగిందన్నారు, అదేవిధంగా రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవలిక, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్మార్ట్ రైస్ కార్డులు అందరికీ అందాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డులు లబ్ధిదారుల అందరికి అందాలని తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. శనివారం మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైస్ కార్డులు దారులకు కేటాయించబడిన అన్ని స్మార్ట్ రైస్ కార్డులు డీలర్లు, వీఆర్వోలు సమయంతో పర్యవేక్షించి లబ్ధిదారులకు అందించాలని తాసిల్దార్ సూచించారు, స్మార్ట్ రైస్ కార్డులు రాని వారందరికీ కార్డు హోల్డర్స్ జాబితా రేషన్ షాపులు వారీగా తయారు చేయాలని వీఆర్వోలుకి ఆయన సూచించారు, మండలంలోని రేషన్ షాపులలో ఎటువంటి అలసత్వం చూపకుండా లబ్ధిదారు లకు సకాలంలో కార్డ్ హోల్డర్స్ కి అందించి, రేషన్ సరుకులు డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచిం చారు. రేషన్ డీలర్లకు సంబంధించిన పెండింగ్ ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా డీలర్లకు ఆయన సూచనలు సలహాలు అందజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ రఫీ, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు డీలర్లు ఉన్నారు.

## కోటలో స్వస్థ్‌నారీ సశక్త్ పరివార్



**కోట, మేజర్‌న్యూస్ :** కోట దళితవాడ లో శనివారం మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమం జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, వ్యవసాయ కమిటీ చైర్మన్ ప్రమీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం జరుగుతుందని వైద్యం పై అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా మైనార్టీ అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్ బాబు,అంబరీష్,కోట బిట్ 1 ఎంపీటీసీ దారా సురేష్, టీడీపీ కోట మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్ వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ వ్యవస్థలో లోపాలను సరిదిద్దాం

**– పలమనేరులో దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్**



**పలమనేరు, మేజర్ న్యూస్:** రిజిస్ట్రేషన్ వ్యవస్థలో లోపా లను సరిదిద్దాలని పలమనేరు సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోని దస్తావేజు లేఖరులు శనివారం పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఓటీపీ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని దస్తావేజు లేఖర్లు పెన్ డౌన్ చేసి పలమనేరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమాలకు ఆస్కారం లేని పాత విధానంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 సాఫ్ట్వేర్ విధానం వల్ల ప్రజలకు, లేఖర్లకు అసౌకర్యం,పలు సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ విధానంలో ఓటీపీలను బహిర్గతం చేసేందుకు ప్రజలు సంకోచిస్తున్నారన్నారు. ఆటోముటేషన్ సిస్టంను స్వాగతిస్తున్నామని అయితే డిపాంట్మెంట్లో సమన్వయలోపం వల్ల పలు సమస్యలు వస్తున్నాయన్నారు. లోపాలను సరిదిద్దాలని లేఖర్లు డిమాండ్ చేస్తూ రెండు రోజుల పాటు పెన్డా డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులందరూ పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్‌లో భాగంగా మొక్కలు నాటిన చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్" కార్యక్రమం నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మొక్కలు నాటగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్), ఇన్‌చార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్, ఏఆర్ కార్యాలయం, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్, జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత అనేది మన బాధ్యత మాత్రమే కాదు, అది సమాజానికి ఇచ్చే అమూల్యమైన బహుమతి. మంచి పరిసరాలు మంచి ఆలోచనలకు దారితీస్తాయి. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి" అని ఎస్పీ తుషార్ డూడి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శివానంద కిషోర్, ఏఆర్ డీఎస్పీ చిన్ని కృష్ణ, మహబూబ్ బాష, ఆర్ఐ సుధాకర్, చంద్రశేఖర్, వీరేష్ తదితరులు సిబ్బందితో కలిసి శుభ్రత కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు.





## ఎస్టీ కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి వుండాలని పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ అన్నారు. శనివారం పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు యానాది కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై యానాదులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల పరిశుభ్రత పనులు నిర్వహించాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. సచివాలయ అధికారులు, జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బంది ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి చెత్త సేకరణ కార్మికులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, వీఆర్వో శివకుమార్, వెల్ఫేర్ అధికారి నాగార్జున, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి స్వరూప్, మహిళా పోలీస్ గీత తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ విజేతలకు సన్మానం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం హాకింగ్స్ పాఠశాలలో ఉపాధ్యా యులుగా పనిచేస్తున్న ఎస్.శబరి నాథ్, ఎ. మోహన్ కుమార్ లు డీఎస్సీలో విజేతలుగా నిలిచారు. వీరిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ హఫీజ్ మాట్లాడుతూ లక్ష్యాలు అందరికీ ఉంటాయని కానీ కొందరు మాత్రమే ప్రణాళిక ప్రకారం లక్ష్యాన్ని చేరుకుని విజయం సాధిస్తారని తెలిపారు. తాము పేదరికంలో అనుభవించిన గడ్డు పరిస్థితలే తమను విజయం వైపు తీసుకెళ్లిందని, శ్రమకు తగ్గ ఫలితం లభించిందని విజేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి అరుణాసింగ్ చౌహన్, కిండర్ గార్టెన్ కో ఆర్డినేటర్ నదియా, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిఓలని తీపనూరు గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగామన కల్పించారు. శనివారం హార్టికల్చర్ అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమంల నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు పూర్తి రాయతీతో మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా రాయతీపై ఎరువులు సాంకేతిక సహకారం అందిస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎజిఎం క్షేత్ర స్తాయి అధికారి, అధ్యానశాఖ అధికారి గ్రామ ఉద్యాన శాఖ సహాయకురాలు, రైతులు పాల్గొన్నారు.

## పీఎంఏవై అర్బన్ 2.0 అంగీకార్ కరపత్రం ఆవిష్కరణ



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 పథకం అంగీకార్ కరప త్రాన్ని మేయర్ ఎస్ అముద, కమిష నర్ పి నరసింహ ప్రసాద్ ఆవిష్కరిం చారు. శనివారం నగరపాలక కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో అంగీకార్ బ్రోచర్ ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదలకు గృహాలను మంజూరు చేయడంలో భాగంగా పీఎంఏవై అర్బన్ 2.0 పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ పథకంపై అవగాహన కల్పించడంలో భాగంగా అంగీకార్ కరపత్రాన్ని రూపొందించి ఆవిష్కరించినట్లు చెప్పారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. పీఎంఏవై అర్బన్ 2.0 పథకంలో భాగంగా.. ఇల్లు లేని వారిని గుర్తించి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఇదే సమయంలో లోన్ మేళాలో నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికే ఇల్లు పూర్తి చేసిన వారికి గృహప్రవేశాలు చేయడం, రాయితీ ద్వారా సోలార్ విద్యుత్ అందిస్తారన్నారు. ఈ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, టిడ్కో ప్రతినిధి ఆర్.ధనంజయ రెడ్డి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలి



**కుప్పం,మేజర్ న్యూస్:** ప్రతినెలా 3వ శనివారం నిర్వహించే 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర'లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దాము, టీడీపీ నాయకులు కిరణ్ కుమార్‌లు కోరారు. ప్రతి నెల నాలుగవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని అన్న కాంటీన్ వద్ద శనివారం చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు జాకీర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, ఎక్స్ వార్డ్ నెంబర్ కిరణ్ మున్సిపల్, సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం పిట్టల వారి వీధికి చెందిన ఒక మహిళ గుండె, కిడ్నీ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయాన్ని యాంటీ కరప్షన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ లాలు ఎక్త్ యాంటీ కరప్షన్ ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రటరీ కె అబ్దుల్ రహమాన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కె .అబ్దుల్ రెహమాన్ ఆదేశాలు మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న ఆ మహిళను యాంటీ కరప్షన్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ లాలు పరామర్శించి మందులు, పండ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, ఎక్త్ యాంటీ కరప్షన్ డిస్ట్రిక్ట్ మీడియా ప్రెసిడెంట్ పాపానాయుడుపేట యాసిన్, మీర్జా సాహెబ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో మెరుగైన జీవన విధానం

**గుడిపాల మండలం అనుప ఎస్టి కాలనీలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన కలెక్టర్**

**పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**గిరిజన పిల్లలు విద్యావంతులు కావాలి**


**కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** విద్య ద్వారా మెరుగైన జీవన విధానం పొందవచ్చుని,



ప్రతి గిరిజన కుటుంబంలోని పిల్లలందరినీ బడికి పంపించి చదివించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గుడిపాల పంచాయతీ పరిధిలోని అనుపు ఎస్టీ కాలనీ నందు జిల్లా కలెక్టర్ స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం, పర్యావరణాన్ని కాపాడు కుందాం, భావితరాల వారికి స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందిద్దాం అని తెలిపారు. అనంతరం మండల స్థాయి అధికారులతో కలసి ఎస్టి కాలనీలోని గుడి సమీపంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల వారి స్థితిగతులు మార్పు చెందాలంటే వారి పిల్లలను ఖచ్చితంగా బడికి పంపి చదివించా లన్నారు. విద్య ద్వారా ఉపాధి పొంది



తమను తాము పోషించు కోగల స్థితి వస్తుందన్నారు. ప్రభు త్వం అందించే సంక్షేమ పథకాలు అందుకొని గిరిజనులు అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం గిరిజను లకు విద్య, వైద్యం అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీ వాసులు తమకు పక్కా ఇల్లు లేవని, ఉన్న గృహాలు వర్షం వస్తే నీరు కారుతుందని తమకు పక్కా గృహాలు కావాలని కోరగా రెండు వారాలలో చర్యలు చేపట్టాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. శ్మశానానికి వెళ్లాలంటే ప్రైవేట్ వ్యక్తుల భూమి గుండా వెళ్లాల్సి ఉండగా సమస్యగా ఉందని దారి సమస్య తీర్చాలని కోరగా తహశీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి దారి సమస్య తీర్చడానికి త్వరలో మండల సర్వే బృందం కాలనీకి పంపుతామన్నారు. తమిళనాడు నుండి కొంత మంది వలసరావడం జరిగిందని, వారికి కనీసం ఆధార్ కార్డులు కూడా లేవని తెలుపగా వెంటనే ఆధార్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. చదువుకున్న యువతకు అమరరాజా ఫ్యాక్టరీ నందు శిక్షణ ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆడ పిల్లలు కంప్యూటరు విద్యకు సంబంధించి నైపుణ్య శిక్షణ పొందాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానన్నారు. వీరికి అవకాశాన్ని బట్టి స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కాలనీలో దాదాపు 46 గృహాలు ఉన్నాయని ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరగా, ప్రస్తుతం ఒక సిన్టెక్స్ ట్యాంక్ ఉందని, ఇందుకు అదనంగా రెండు ట్యాంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నూతనంగా వివాహమైన దంపతులకు కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కాలనీ వాసులు కోరిన అభ్యర్థనలను సావదానంగా విన్న కలెక్టర్ కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించి మరికొన్నింటిని పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ కుమార్, డ్వామా ఏపిడి సుబ్రమణ్యం, ఎంఈఓ, పోలీస్, వైద్య, విద్యుత్‌శాఖ అధికారులు, ఎంపీటీసీ హరిప్రసాద్, టీడీపీ కార్యకర్త లలిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 12 మందికి రూ.1.20 లక్షల జరిమాన : ట్రాఫిక్ సీఐ

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 12 మంది వ్యక్తులు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడి, కోర్టు వారు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.1,20,000 జరిమానా విధించింది. చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ సాయినాథ్ పర్యవేక్షణలో, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15



మరియు 16 తేదీల్లో పట్ట ణంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 12 మంది పట్టుబడ్డారు.వీరిని సెప్టెంబర్ 16న ముగ్గురిని, 17న మిగతా తొమ్మిది మందిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి కుమారి ఉమాదేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారా యణ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని ఆయన స్పష్టం చేశారు.మోటారు వాహనాల చట్టం 185వ సెక్షన్ ప్రకారం మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు. రెండవసారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించవచ్చు. అందువల్ల వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించి, ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలు తప్పించుకోవాలని లక్ష్మీనారాయణ కోరారు.

# ఎస్వీయూలో పరిశుభ్రత-పచ్చదనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ప్రాంగణంలో ప్రభుత్వ దిశా నిర్దేశంతో ప్రతి నెల మూడవ శనివారం జరిగే పరిశుభ్రత- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నెహ్రూ ప్లాజా వద్ద వీసీ ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ మొక్కలు నాటారు. వీసీ మాట్లాడుతూ వర్సిటీ పచ్చదనానికి, ఆహ్లాదకర వాతావరణానికి



నెలవని, దీనిని మరింత అందంగా, పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. వ్యర్థాలను, ప్లాస్టిక్‌లను వీలైనంత త్వరగా క్యాంపస్ బైటికి పంపేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంతల మయమైన రహదారులు

**ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు**

**పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**ప్రమాదాలకు నిలయంగా రాయలచెరువు అనుప్పల్లి రోడ్డు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు కట్ట నుండి అనుపల్లి రోడ్డు వరకు గుంతలతో వర్షపు నీరు చేరడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలు గురవుతున్నారు. మరమ్మత్తులు చేయాల్సిన ఆర్అండ్‌బి అధికారులు నమ్మకు నీరు ఎత్తినట్లు ఉండటంతో వాహనదారులు రోడ్డుపై వెళ్లాలంటే బెంబేలెత్తుతున్నారు. పరమాల నుంచి అనుపల్లి వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు గుంతలమైన సుమారు రెండు మూడు అడుగుల లోతులో నీరు చేరడంతో వాహనదారులు వాహనాలు నీళ్లలో మునిగి పోతున్నాయి ఎక్కడ ఉంటుందో తెలియక ఎటువైపు వెళ్ళాలో దిక్కుతోచక భయం గుప్పెట్లో వాహనాలను నడుపుతున్నారు. రోడ్లకి ఇరువైపులా ముళ్ళ పొదలు ఏపుగా పెరగడంతో మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి గుంతలను గూర్చి ముళ్లపదులను తొలగించాలని చుట్టుపక్కల గ్రామస్తుల ప్రజలు ఆర్ అండ్ బి అధికారులను కోరుతున్నారు.



# వైసీపీ ప్రభుత్వంలో పరకామణిలో రూ.100 కోట్ల చోరీ

**రవికుమార్ చోరీ చేసిన సమయంలో టీటీడీ చైర్మన్‌గా భూమన**

**పరకామణి చోరీ ఘటనపై హైకోర్టు సీరియస్**

**త్వరలో పరకామణి చోరీ కేసులో అప్రూవర్‌గా మారబోతున్న ఓ అధికారి**

**సిఐడిచే విచారణ జరిపితే నిజాలు బయటికొస్తాయి**

**టీటీడీ బోర్డు మెంబర్లు భాను ప్రకాష్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వములో తిరుమల శ్రీవారి పరకామణిలో రవికుమార్ అనే ఉద్యోగి రూ.100 కోట్లుచోరీకి పాల్పడినట్లు ఆధారాలు ఉన్నాయని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డిలు ఆరోపించారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారిద్దరూ మాట్లాడారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగితే ఎవరిని తప్పించడానికి ఎవరిని మెప్పించడానికి అప్పటి అధికారులు రాజీకి వెళ్లారని



ప్రశ్నించారు. ఆనాడు పోలీస్‌శాఖ నుంచి తీవ్రమైన ఒత్తిడి వచ్చినట్లు విజిలెన్స్ నివేదిక ఇచ్చిందన్నారు. ఆనాడు ఒత్తిడి తెచ్చిన ఆ పోలీస్ అధికారి ఎవరని ప్రశ్నించారు. రవికుమార్ దొంగతనం చేసి తప్పించుకోవాలని ఉన్నాడని పేర్కొన్నారు. 2023వ సంవత్సరంలో రవికుమార్ పరకామణిలో చోరీకి పాల్పడిన సమయంలో టిటిడి చైర్మన్‌గా భూమన కరుణాకరరెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. పరకామణి చోరీ ఘటనపై హైకోర్టు సిరీస్‌గా ఉందని దొంగతనం కేసును సిఐడికి అప్పగించిందన్నారు. వైసిపి పెద్దల నుండి రవికుమార్‌కు ప్రాణహాని ఉందన్నారు. త్వరలో పరకామణి కేసులో ఓ అధికారి అప్రూవరుగా మారబోతున్నాడని చెప్పారు. సిఐడి విచారణ జరిపితే సంచలన విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. పరకామణిలో రవికుమార్ చోరీ చేస్తే వైసిపి నేతలు అధికారులు భాగాలు పంచుకున్నారని ఆరోపించారు. రవికుమార్ కోట్ల రూపాయలను పరకామణిలో చోరీ చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టాడని చెప్పారు. దీనికి టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలో ఓ అధికారి అన్ని విషయాలను బయటపెడతారన్నారు. లోకో దళితులు రాజేష్ చేసి రవికుమార్ దగ్గర గత వైసిపి ప్రభుత్వ పెద్దలు కోట్ల రూపాయలు దోచేశారని ఆరోపించారు. రవికుమార్ కేసుపై తాజాగా శ్రీనివాసులు అనే వ్యక్తి హైకోర్టులో కేసు దాఖలు చేశారన్నారు. పరకామణి చోరీ కేసులో వైసిపి ముఖ్య నేతల పాత్ర ఉందని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రెడ్డి టీటీడీ మాజీ అదనపు ఈఓ ధర్మారెడ్డి మాజీ చైర్మన్



భూమన కరుణాకర్ రెడ్డి పాత్రలు ఉన్నాయన్నారు. అసలు దొంగలు ఎవరో త్వరలో బయటపడతారన్నారు. శ్రీవారి హుండీని దోచేసిన వారెవరు తప్పించుకోలేరని చెప్పారు. నిందితుడు రవికుమార్‌పై అభియోగాలు కొట్టివేస్తూ లోక్ అదాలత్ తీర్పును హైకోర్టు నిలిపివేసిందన్నారు. పరకామణి డ్యూటీలో రవికుమార్ చోరీకి పాల్పడిన సిసి ఫుటేజ్ దృశ్యాలను మీడియా ముందు టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, దివాకర్ రెడ్డిలు ప్రదర్శిస్తూ వాటి వివరాలను తెలియజేశారన్నారు. పరకామణిలో రవికుమార్ ప్రతిరోజు లక్షల రూపాయలు చోరీకి పాల్పడుతూ ఆ డబ్బుతో తిరుపతి చెన్నై తదితర ప్రాంతాలలో ఆస్తులు కొనుగోలు చేశాడన్నారు. రవికుమార్ వ్యవహారాలు మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఈఓ ధర్మారెడ్డి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిల ప్రమేయం ఉందని ఆరోపించారు. పోలీస్ పెద్దలు ఒత్తిడితోనే గుర్తు చప్పుడు కాకుండా ఈ కేసును అప్పట్లో లోకాదాలతో పరిష్కరించుకున్నారని, అయితే హైకోర్టు ఆదేశాలతో ఈ కేసును తిరిగి సిబి సిఐడి విచారణ ప్రారంభించిందన్నారు. ఈ కేసును వీలైనంత త్వరగా దర్యాప్తు చేసి అసలు దోషులను కఠినంగా శిక్షించే విధంగా త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని వారు మీడియాకు తెలిపారు.

# ఎమ్మెల్యే సారూ... వాస్తవాలు పరిశీలించి.. నిరుపేదలకు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ అవసరాలకు కేటాయించిన భూములను లక్షలు రూపాయలకు విక్రయాలు జరిపి దిగమింగడం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వాస్తవాలు పరిశీలించి అన్ని వర్గాలు ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత వైయస్సార్‌పార్టీ పరిపాలనలో జరిగిన కొన్ని అంశాలను కూటమి పాలకులు అమలు చేస్తున్నట్లు ప్రజలు చర్చించు కుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రాథమిక అవసరాలు కూడు, గుడ్డ, విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు వంటి అవసరాలు తీర్చాల్సింది పోయి నిరుపేదలకు సంబంధించిన ఆస్తులను కులగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చర్చించుకుంటున్నారు. గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో వారికి కంటికి కనబడింది, వారికి నచ్చింది, వారు అనుకున్నది, కూలగొట్టి ఇతర ప్రాంతాలు వారికి విక్రయాలు జరిపి కోట్లు రూపాయలు సంపాదించారు. నియోజకవర్గంలో మండలాలు వారిగా కబ్జాదారులను ఎంపిక చేసి ధనార్జునే ధ్యేయంగా పరిపాలన సాగించారు. వైయస్సార్ పార్టీ నాయకులు చేసిన అక్రమాలు, కబ్జాలు, దౌర్జన్యాలు ప్రజలు ప్రతినిత్యం చూసి వైయస్సార్ పార్టీకి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో పబ్లిక్ అవసరాలు కొరకు భూములు, పార్కింగ్ స్థలాలు, పార్కులు,100 అడుగులు రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ లకు కేటాయించిన భూములు అధికార దాహంతో దొంగ పట్టాలు ఇచ్చి, విక్రయాలు జరిపి డబ్బులు దండుకున్నారు. విక్రయాలు జరిపిన వారు దర్జాగా తిరుగు తున్నారు. కొనుగోలు చేసిన నిరుపేదలు లక్షలు రూపాయలు నష్ట పోయి లబోదిబోమని అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో రెవెన్యూ పరిపాలన పూర్తిగా కనుమరుగై వైయస్సార్ పార్టీ ఆఫీసులో రాజ్యమేలింది. ప్రస్తుతం వైయస్సార్ పార్టీని ఓడించి శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీతొ గెలిపించారు. కుటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు సలహాలు, సూచనలు ఇచ్చి ముందుకు తీసుకుపోయే సలహాదారులు కరువైపోయారు. తెలుగుదేశం పార్టీలో పదవులు పొందిన నాయకులు ఆధిపత్యం కొరకు ఆరాట పడుతున్నారు. కూటమి ప్రభుత్వాన్ని, పార్టీని బలోపేతం కొరకు కృషి చేయడం లేదు, డిపార్ట్మెంట్లు వారిగా ఇది నాది, అది నాది అని దోసినకాడికి దోచుకుంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులు కూటమి ప్రభుత్వంలో వ్యవహారాలు చూసి వారు ఇష్టానుసారంగా వ్యవ హరిస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టే ఆలోచనలో లేరు. ఉన్నా రోజులు డ్యూటీ చేసి, వారు చెప్పింది చేసి చేతులు దులుపుకునే విధంగా కాలయాపన చేస్తూపోతున్నారు. రాజీవ్ నగర్ ప్రాంతంలో ఇల్లులు నిర్మించి కడుతున్నప్పుడు చూసి సపోర్ట్ చేసి, ప్రస్తుతం అదే అధికారులు కులగొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. శ్రీకాళహస్తిపట్టణం రాజీవ్‌నగర్ ప్రాంతంలో విక్రయాలు జరిపిన కబ్జాదారులను శిక్షించి పేద ప్రజలకు న్యాయం చేయాల్సింది పోయి, కొనుగోలు చేసినవారికి నష్టం చేసి పది ఓట్లు పోగొట్టుకోవడం జరుగుతున్నది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కొంతమంది నిద్ర లేచినప్పటి నుండి తప్పుడు సలహాలు, సూచనలు ఇచ్చి తెలుగుదేశం పార్టీకి తీవ్రమైన నష్టం చేస్తున్నారు. వారిని వెంటనే గుర్తించి బయటికి పంప గలిగితే తెలుగుదేశం పార్టీ మనుగడా సాధించగలుగుతుంది. లేనిపక్షంలో కుటమి ప్రభుత్వానికి అడుగడుగునా ఇబ్బందులే కలుగుతాయి. పేద ప్రజలకు ఏ ప్రభుత్వం అయితే కూడు, గుడ్డ, గూడు, విద్యా, వైద్యం వంటి ప్రధానమైన అవసరాలు కల్పించ వలసి ఉంది, కానీ నేడుపై విధానాలు పేపర్లకే పరిమితమై కక్షలు, కార్పాణలు ముందు పెట్టుకొని పరిపాలన సాగిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాజీవ్ నగర్ కబ్జాదారులు. ఊరుందరు జగనన్న లేఔట్ కబ్జాదారులు, ఆ ప్రాంతంలో భూములు కలిగిన రైతులు పరిహారం దిగమింగిన వ్యక్తులు దర్జాగా తెల్లని చొక్కాలు వేసుకొని తిరుగుతుంటే వారిని పట్టించుకోవడం లేదు. వారిని శిక్షించి ఉంటే కుటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చి ఉండేది. దీని ఫలితంగా కూటమి ప్రభుత్వంలో కలహాలు కాపురాలకు ఆజ్యం పోయడం జరిగింది. కూటమిలో కొన్ని గ్రూపులుగా తయారై ఒకరిపై ఒకరు బహిరంగంగా తిట్టుకుంటున్నారు. వైయస్సార్ పార్టీ పరిపాలనలో ప్రభుత్వ భూములతో వ్యాపారాలు మొదలు పెట్టారు. చెరువులు, కబ్జాలు, గుంటలు, రోడ్డు పోరంబోకు స్థలాలు కబ్జాలు చేసి విక్రయాలు జరిపారు. కూటమి ప్రభుత్వంలో కొంతమంది నాయకులు వైయస్సార్ పార్టీలో కబ్జాలు చేసిన వారికి సలహాలు సూచనలు ఇస్తూ వారిని కాపాడు తున్నారు. ఇప్పటికైనా శ్రీకాళహస్తి శాసన సభ్యులు ఓట్లు శాతం లేని నాయకులు సలహాలు, సూచనలు పాటించకుండా వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి కుటమి ప్రభుత్వాన్ని కాపాడాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

# సమైక్యతకు చిహ్నంగా.. జెండా పండుగ నేడే

**సర్వాంగ సుందరంగా పట్టణం... ఎమ్మెల్యే శుభాకాంక్షలు... పకబ్బందీ ఏర్పాట్లు: డీఎస్పీ**

**గూడూరు, మేజర్‌న్యూస్:** భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా సంబరంగా జరుపుకునే దసర పండుగ గూడూరులో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహణకు స్థానికులు ఏత్సాహంగా ఏర్పట్లు చేసున్నారు.



ఆదివారం రాత్రి జెండా (ఆంజనేయస్వామి) ఆవిష్కరించి పట్టణ పుర వీధుల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. గూడూరు ఏర్పడిన తొలినాళ్లలో అరిష్టాలు ప్రబలి వ్యాధులు ప్రబలి, గాలులు సోకుతున్నాయని ప్రజలు భీతిల్లుతున్నారు. ఆంజనేయస్వామిని పూజిస్తే ఎటువంటి దోషాలు ఉండవని పెద్దలు భావించారు. సుమారు 75 ఏళ్ల క్రితం స్థానిక బొడ్డుచౌక వద్ద శక్తిరాయి వద్ద ఆంజనేయస్వామి జెండాను ప్రతిష్ఠించినట్లు పెద్దలు చెబుతున్నారు. ఆరు గజాల తెల్లని గుడ్డపై సంజీవని పర్వతం తీసుకుని భూమిపై దిగుతున్న భంగిమలో ఆంజనేయస్వామి చిత్రాన్ని బొగ్గుతో రూపొందించి విజయదశమి ముందు వచ్చిన అమావాస్యనాడు అసుర సంధ్యవేళ కాగడాల వెలుగుల్లో 8 అడుగుల వెదురుకర్రకు గుడ్డపై ఆ జెండాను అమర్చి తప్పెట్ల హోరు నడుమ గ్రామోత్సవం నిర్వహించి బొడ్డుచౌక వద్ద ప్రతిష్ఠించారు. కాల క్రమేణా వ్యాధులు తగ్గుముఖం పట్టడంతో ఏటా జండా పండుగను నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పట్టణం విస్తరిస్తున్న దశలో వారి వారి ప్రాంతాలలో ఆంజనేయస్వామి జెండాలను ప్రతిష్ఠించి, పూజించడం ఎక్కువైంది. ప్రస్తుతం పట్టణంలో 50కి పైగా ప్రాంతాలలో జెండా ఉత్సవాలు జరుపుకుంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంజనేయస్వామి జెండాలు రంగుల మయంగా మారాయి. పట్టణానికి ఆనుకుని ఉన్న గ్రామాలకూ ఈ జెండా పండుగ విస్తరించింది. గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు, చెన్నూరు, తిప్పవరప్పాడు తదితర ప్రాంతాలతో పాటు చిల్లకూరు మండలంలోని చిల్లకూరు, తిక్కవరం, చేడిమాల గ్రామాల్లోనూ జెండా పండుగ జరుపుకుంటున్నారు.

**జన సందడిగా...** ఈ ఉత్సవాలు చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి బంధుమిత్రులు, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న స్థానికులు లక్షల మంది గూడూరుకు చేరుకుని జెండా పండుగను జరుపుకుంటారు. జీవకళ ఉట్టిపడే ఆంజనేయుడు సంజీవని పర్వతం పెకలించుకెళ్లే చిత్రాన్ని గీయించి ట్రాక్టరుపై అలంకరించిన ఆర్చిలో ఉంచి ఊరేగిస్తారు. ఊరేగింపు ముందు తెనాలి బ్యాండు, బేతాళనృత్యాలు, విద్యుద్దీప అలంకరణలు, జింగిరి మేళం, తప్పెట్లు, తాళాలు, బాణసంచా పేలుళ్లు, కోలాట నృత్యాలు, బొట్ట బొమ్మల వేషధారణలు, పార్వతీమహిషాసురుల యుద్ధ ప్రదర్శనలు, యువకుల చిందుల మధ్య పట్టణమంతా సందడిగా మారుతుంది.

**ఎమ్మెల్యే శుభాకాంక్షలు....** జెండా పండుగ సందర్భంగా పట్టణ ప్రజలకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ శుభాకాంక్షలు తెలియ చేశారు. తాను పుట్టిపెరిగిన గూడూరులో దసర సంబరాల్లో భాగంగా జెండా మహోత్సవం వైభవంగా జరుగుతుందని ఆనవాయతీ కొనసాగిస్తూ చేస్తున్న ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించు కోవాలని కోరారు. గూడూరు పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి చెడ్డ తీసుకురావద్దని సూచించారు.

**పకడ్బందీఏర్పాట్లు: డీఎస్పీ...** పట్టణంలో దసర, జెండా పండుగ సందర్భంగా శాంతి భద్రత పరిరక్షణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డిఎస్పి గీతాకుమారి తెలిపారు. పట్టణంలోని ఇద్దరు సర్కిల్ ఇన్సెపెక్టర్లకు తోడు జిల్లా పరిధిలోని పలువురు వలయాధికారులను పర్యవేక్షణకు నియమించినట్లు పేర్కొన్నారు. వలయాధికారుల పర్యవేక్షణలో సబ్‌ఇన్స్‌పెక్టర్లు, ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డ్‌లు పట్టణంలో జెండాఉత్సవాలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రజలు కూడ సహకరించి ప్రశాంతంగా నిర్వహించు కోవాలని సూచించారు.

# మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ఐచర్ ఒకరు మృతి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట జాతీయ రహదారిపై మూర్తి రెడ్డిపాలెం వద్ద ముందు వెళ్తున్న మోటార్ సైకిల్‌ను ఐచర్ లారీ వెనక నుండి ఢీకొనడంతో లక్ష్మణ్(40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల సమాచారం మేరకు స్థానిక ఎంజి షోరూంలో ట్రాక్టర్ మెకానిక్‌గా పని చేసే లక్ష్మణ్ మూర్తి రెడ్డిపాలెంలో ట్రాక్టర్‌కు ఆయిల్ సర్వీస్ చేసి తిరుగు ప్రయాణంలో నాయుడుపేటకు వస్తుండగా నెల్లూరు వైపు నుండి చెన్నై వైపు వెళ్లే మినీలారీ వెనుక నుండి ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో లక్ష్మణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై ఆదిలక్ష్మి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రతి పీహెచ్‌సీ పరిధిలో గర్భిణీల నమోదు తప్పక చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికీ 80 శాతం మాత్రమే పూర్తయిందని మిగిలిన 20 వారం లోపల పూర్తి చేయాలి. హైరిస్క్ గర్భిణీ స్త్రీలను, టీనేజ్ గర్భిణీలను నమోదు చేసినప్పటి నుంచి కాన్పుకు వారం ముందు హాస్పిటల్ లో జాయిన్ చేసే వరకు తప్పక ఫాలోఅప్ ఉండాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని కాన్పులు ఆస్పత్రి నందు జరిగేలా చూడాలని, గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఇంప్రూ చేయించాలని తెలిపారు. అత్యవసర సేవలు తప్ప ప్రతి ఆరోగ్య సేవలను పి.హెచ్.సి నందే ఇవ్వాలని తెలిపారు. అందరి గర్భిణీ స్త్రీలకు అభ ఐడి క్రియేట్ చేయాలని, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన క్రింద మొదటి కాన్పు, ఇద్దరు ఆడపిల్లలకు 6000, తప్పక ఇప్పించాలన్నారు. శిశువుల ఆరోగ్యానికి సంబంధించి వ్యాధి నిరోధక టీకాలను డ్యూ డేట్ ప్రకారం అన్ని టీకాలు ఇవ్వాలని, ఎం ఆర్ 1, ఎం ఆర్ 2 తక్కువ శాతం ఉన్నందున వాటిని వంద శాతానికి తీసుకు రావాలని తెలిపారు. తక్కువగా ఉన్న వాటన్నిటిని వారం లోపల వంద శాతానికి తీసుకురావాలని తెలిపారు. పి హెచ్ సి డాక్టర్లందరూ ప్రతిరోజు వీటిపై రోజువారి మానిటర్ చేసి ఇంప్రూవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధారాణి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి, డాక్టర్ వెంకట ప్రసాద్, డా.హనుమంత రావు, డా.అర్పిత, ప్రోగ్రాం అధికారులు, పిహెచ్‌సి డాక్టర్లు పాల్గొన్నారు.

# స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్టుకు ప్రతిష్టాత్మక స్కాచ్ పురస్కారం

**ఢిల్లీలో అవార్డు అందుకున్న కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి మండలంలోని ఏ రంగంపేట, కందుల వారిపల్లి, చిన్న రామాపురం గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మొదలైన స్వర్ణ నారావారిపల్లి ప్రాజెక్ట్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 1600 గృహాలపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసినందుకు దేశంలోని ప్రతిష్టాత్మక స్కాచ్ గోల్డన్ పురస్కారానికి ఎంపిక కావడం హర్షించదగ విషయం. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ భిజిలి యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ తోడ్పాటుతో ఈ ప్రాజెక్టులో భాగంగా 1600 గృహాలపై 20.68 కోట్ల రూపాయల ఖర్చుతో సౌర ఫలకాలను 45 రోజులలో పూర్తి ఉచితంగా ఏర్పాటు చేయడమైనది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 10.19 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటా 10.49 కోట్లు. 3396 కిలోవాట్ల ఇన్ఫాల్డ్ కెపాసిటీతో ఏర్పాటు కాబడిన ఈ సౌరఫలకాలు ఒక సంవత్సరానికి 3.79 కోట్ల రూపాయల విలువ చేసే 4.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తాయి. ఇది 1.92 లక్షల చెట్ల యొక్క కార్బన్ ఉద్గారాల తగ్గింపు సామర్థ్యానికి సమానమైనది. అనతి కాలంలోనే ఈ లక్ష్యాన్ని సాధించినందుకు 20.09.2025 న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్ నందు ప్రతిష్టాత్మక స్కాచ్ గోల్డెన్ అవార్డును ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర నాయుడుతో కలిసి అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్, వీరికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, స్వర్ణ నారావారిపల్లి స్పెషల్ ఆఫీసర్ సుశీల దేవి ఇతర జిల్లా అధికారులు అభినందనలు తెలియజేశారు.



## శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు రూ.2 లక్షల విరాళం



**తిరుపతి, మేజర్‌న్యూస్ :** శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రెండు లక్షల రూపాయల విరాళాన్ని శ్రీ సాయి సుధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి ఆ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, పాలకవర్గ సభ్యులకు అందజేశారు. అంతకు మునుపు డాక్టర్ సుధారాణి కి చైర్మన్ మహేష్ యాదవ్ తో పాటు ఆలయ ఈఓ జయకుమార్, పాలకవర్గ సభ్యులు స్వాగతం పలికి గంగమ్మ తల్లి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం చైర్మన్, ఈఓ, ప్రధాన అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మహేష్ యాదవ్ మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులకు డాక్టర్ సుధారాణి 2 లక్షల రూపాయలు ఇవ్వడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు. ఆమెకు శ్రీ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పుడూ, ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర రావు, వినుకొండ లక్ష్మణరావు, రుద్ర కిషోర్, అర్చకులు రామకృష్ణ స్వామి పాల్గొన్నారు.

## గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్‌పై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ, మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో శ్రీపద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో 3, 4, 5వ తరగతుల విద్యార్థినులకు శనివారం గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసోసియేట్ డా. ఇ.కోనప్రభ ముఖ్యఅతిథిగా హాజరై ప్రస్తుత సమాజంలో చిన్నారులపై రోజు రోజుకి లైంగిక వేధింపులు, దాడులు, పెరిగిపోతున్నాయన్నారు. వారి రక్షణ కోసం 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థినులకు శరీరంలో ఇతరులు తాకరాని ప్రైవేట్ భాగాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, ఏ రకమైన స్పర్శ సురక్షితమైనదో, ఎలాంటి స్పర్శను చెడు స్పర్శగా పరిగణించాలో స్పష్టంగా వివరించారు. పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి, అపరిచితుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోక్సోచట్టం తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మావతి, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, మాధురి, డాక్టర్. ఎం.ఇంద్రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీల అభివృద్ధే ఎమ్మెల్యే థామస్ ధ్యేయం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఎస్టీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ప్రధాన ధ్యేయమని వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి అన్నారు. వెదురుకుప్పం ఎస్టీ కాలనీకి ఎమ్మెల్యే 95 లక్షలు బీటీ రోడ్డును మంజూరు చేయించారన్నారు. అదేవిధంగా తంగేలిమిట్ట నుండి ఎస్టీ కాలనీకి లింకు రోడ్డు నిర్మాణానికి 85 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారన్నారు. త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా భూమి పూజ జరగనున్నట్లు తెలిపారు. అదేవిధంగా వెదురుకుప్పం ఎస్టీ కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని కార్యక్రమంలో చెట్లు నాటి నీరు కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అనంతరం మోహన మురళిని గ్రామస్తులు సన్మానించారు.

## గ్రీన్ ఆంధ్రప్రదేశ్ థీమ్



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర-2025 సెప్టెంబర్ నెల థీమ్ గ్రీన్ ఏపీలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్టీ బాలుర వసతిగృహం నందు మొక్కలు నాటి గ్రీన్ ఏపీ ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ మాట్లాడుతూ చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి ఒక్కరూ మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలుజేశారు. ప్లాస్టిక్ కూడా పర్యావరణాన్ని నాశనం చేస్తుందని, అక్టోబర్ 2 నుండి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూర్తిగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ , శానిటరీ ఇన్స్పెక్టర్లు , మున్సిపల్, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక అవసరాలకు విస్తృత పరిశోధనలు అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మెటల్ కాంప్లెక్స్ అండ్ ఇంక్రీజింగ్ ఇంపార్టెన్స్ ఇన్ బయలాజికల్ అప్లికేషన్స్ అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెటీరియల్ విభాగం డాక్టర్ అరుణ్ ప్రధాన ఉపన్యాసకులుగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో వ్యవసాయం, పరిశ్రమలు, వైద్య, ఆరోగ్యం, పర్యావరణం మొదలైన రంగాలలో విస్తృతమైన పరిశోధనలు జరగటం ద్వారా మాత్రమే భవిష్యత్తు తరాల అవసరాలను, అవకాశాలను తీర్చగలమని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలలో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని తద్వారా వచ్చే ఫలితాలను ఉత్పత్తి సామర్థ్యాలను పెంచడానికి ఎంతైనా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి పద్మావతి, రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఏ పద్మజ, అధ్యాపకులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, డాక్టర్ గీత, డాక్టర్ ఆదిశేషు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండండి : ఎంపీ దగ్గుమళ్ళ

**- చిన్నపిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకండి**
**- వానల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలు భేష్**
**- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్త తీసుకోండి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయనీ.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,..చిన్న పిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానల తీవ్రతను ముందుగానే పసిగట్టిన అధికారులు.., అందుకు అనుగుణంగా తీసుకున్న చర్యలు భేషుగ్గా ఉన్నాయన్నారు.కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురవడం శుభపరిణామమన్నారు. మరీ ముఖ్యంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో.., పరిస్థితిని ముందు చూపుతో గుర్తించిన అధికారులు, అప్రమత్తతో వ్యవహరించి తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. ఇకపోతేవర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులకు సూచించారు.పారిశుధ్యానికి పెద్దపెట్టవేసి, గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.

## కొక్కుపాడులో మహిళల ఆరోగ్య రక్షణ శిబిరం



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొక్కుపాడు గ్రామంలో మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమము కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ముందుగా వైద్య సిబ్బంది పలగాటి భాస్కర్‌రెడ్డిని శాలువా పూలమాలతో సత్కరించి పూల మొక్కను బహుకరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో కోక్కపాడు గ్రామంలో మహిళలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యర్థిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ సందర్భంగా పలగాటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మహిళ సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో వైద్యం పై అవగాహన శిబిరాలు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పలగాటి జితేందర్ రెడ్డి, యర్రటి పల్లి వసంత్ రెడ్డి,యర్రటి పల్లి శ్యాంసుందర్ రెడ్డి, బిజెపి నాయకులు పనబాక కోటేశ్వరరావు, సురేష్,మర్రి పోలయ్య,మీజూరు చెంగయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరులో పోషణ్ మాసోత్సవం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తూర్పుకనుపూరులో "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాన్ని చింతవరం సెక్టార్ సూపర్ వైజర్ పద్మ ఆద్వర్యంలో నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాలు ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ వరకూ ప్రతి అంగన్వాడి సెక్టార్ కేంద్రాల్లో నిర్వహించ బడ తాయని ఆమె తెలియజేశారు. డిజిటలైజేషన్ కోసం - సర్వం సమన్వయ చర్యలు మరియు డిజలటీకరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగని, గర్భిణీలకు బాలింతలకు పనులకు గ్రామాలలోని యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దేవి భాగవత కథలు పుస్తక ఆవిష్కరణ



**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీదేవి భాగవతం కథల పుస్తకాన్ని శ్రీ విజయ దుర్గ ఉపపీఠం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ విడుదల చేశారు. శనివారం మధ్యాహ్నం గూడూరు పట్టణానికి చెందిన టివిఎల్ ప్రసాద్ రచించినపుస్తకాన్ని సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ ప్రచురణ బాధ్యతను స్వీకరించి పుస్తకాలను ముద్రింప చేశారు. సొసైటీలో నిర్వహించిన కార్యక్రమంలో కోట సునీల్ కుమార్ మాట్లాడుతూ భాగవత కథలు అందరికీ అర్థమయ్యే రీతిలో సరళంగా మా గురువు టివిఎల్ ప్రసాద్ పుస్తకాన్ని రచించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నవరాత్రుల్లో ప్రతి ఒక్కరూ అమ్మవారి భాగవత కథలు చదువుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని రాబోయే రోజుల్లో కొన్ని విపత్కర పరిస్థితిలో ఎదురయ్యే అవకాశం ఉందని లోక శాంతి కొరకు ప్రతి ఒక్కరూ దైవ నామస్మరణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్ధారెడ్డి ఇంద్రసేనమ్మ ,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గంగిశెట్టి శివకుమార్, డాక్టర్ రోహిణి, శ్రీ కంటి రామ్మోహన్ రావు, శ్రీధర్, మీరా రెడ్డి, మహిళా మండలి, మరియు ఇన్నర్ విల్ క్లబ్,సభ్యులు పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఫస్ట్ ఫేస్లో 25శాతం అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఇప్పటి వరకు తొలివిడత అడ్మిషన్లు కేవలం 25శాతం మించకపోవడం విశేషం. ఉన్నత విద్యామండలి వ్యవహార శైలితో నాలుగు నెలల ఆలస్యంగా ప్రారంభమైన డిగ్రీ ప్రవేశా ప్రక్రియ నత్తనడకన నడుస్తోంది. జిల్లాలోని సుమారు 17 ప్రభుత్వ కళాశాలలో ఇప్పటి వరకు కేవలం 25 శాతం అడ్మిషన్లు మాత్రమే జరిగినటుల అధికారిక సమాచారం. డిగ్రీ కోర్సులపై విద్యార్థులు పెద్దగా మొగ్గు చూపడం లేదని తొలివిడత అడ్మిషన్ల ప్రక్రియను పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతోంది. కానీ టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ ఆర్ట్స్, ఎస్పీడబ్ల్యూ, ఎసీఎస్ ఆర్ట్స్ కళాశాలలో కాస్త మెరుగుగా 45శాతం ప్రవేశాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. కాగా సోమవారం తొలివిడత అడ్మిషన్లకు చివరి తేదీగా ఉన్నత విద్యామండలి నిర్ణయించిన విషయం విదితమే. మలివిడత అడ్మిషన్లపై ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి స్పష్ట ఇవ్వాల్సి ఉంది.

## 28 నుంచి టీటీడీ విద్యాసంస్థలకు దసరా సెలవులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న జూనియర్, డిగ్రీ కళాశాలలకు ఈనెల 28వ తేదీ నుంచి దసరా సెలవులు ప్రకటించినట్లు ఆయా కళాశాలలకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. వచ్చేనెల 5వ తేదీ వరకు సెలవులు కొనసాగిస్తూ కళాశాల యాజమాన్యాలకు ఆదేశాలు ఇచ్చారు. ఇంతలోపు డిగ్రీ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు పూర్తి చేయాలని అధికారులు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

## ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో శనివారం స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించి కళాశాల పరిసర ప్రాంతా లను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలన అందరి బాధ్యత

**- మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్వచ్ హై సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి శనివారం మూడేప్ప సర్కిల్ నుండి ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు మున్సిపల్ సిబ్బంది , డ్వాక్రా సిబ్బంది, పట్టణ ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాల సిబ్బందికి అంది వాళ్ళని సూచించారు.ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, వస్త్రం, పేపర్ వంటి బ్యాగుల ను వినియోగించు కోవాలి కోరారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు సి వి రెడ్డి, సుహెల్ బాషా, సి.ఐ సుబ్బారాయుడు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రీ పీహెచ్ డీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ పరిధిలో పీహెచ్ డీ డిగ్రీ కోసం పరిశోధన చేస్తున్న ఫుల్ టైమ్, పార్ట్ టైమ్ విధ్యార్థులు ప్రీ పీహెచ్ డీ పరీక్షలకు సంబంధిచి దరఖాస్తులు చేసుకోవాలని పరీక్షల నియంత్రణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు అక్టోబర్ 15 లోపు రూ. 3,715 లు ఫీజు చెల్లించాలని, అపరాధ రుసుంతో అక్టోబరు 30 వరకు గడువు ఉంటుందని, నవంబర్ నెలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్సైట్ను సంప్రదించాలని సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని హై స్కూల్ సిఆర్‌సి సమావేశంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సుధాకర్ యాదవ్ ని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు పట్ల అవినాభావ కలసి మెలసి విద్య ను బోధించి.వారిలో నైతిక విలువలు పెంపొందించాలి. ఉపాధ్యాయులు సమాజంలో తమ భాధ్యత నిర్వర్తించే చలి. ఈ అవార్డు నా బాధ్యత పెంచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అభినందించారు.

## మానవత్వం చాటిన వేలూరు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి తన యుడు, టీడీపీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి తనకున్న మాన వత్వంని చాటి చూపించారు.వివరాల్లోకి వెళితే కాళహస్తి నుండి సూళ్లూ రుపేట వెళ్తున్న ద్విచక్ర వాహన దారుడు సంతవేలూరు గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదానికి గురైయ్యారు.అది గమనించిన వేలూరు కళ్యాణ్ రెడ్డి తన కార్ లో ఎక్కిం చుకొని రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని సూళ్లూరుపేట పట్టణంలోని చక్రపాణి ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడే ఒక గంట పాటు మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల ను కోరారు.తన సొంత నిధులతో వైద్యం అందించి క్షతగాత్రుడికి అండగా నిలిచారు.దీంతో పలువురు ఆయనను అభినందించారు.

## వాసవీ మాత ఆలయంలో వైభవంగా తిరు మంజన సేవ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బజారు వీధిలో వెలిసినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ శాస్త్రయుక్తంగా గంధం, పచ్చ కర్పూర, సుగంధ భరిత ద్రవ్యాలతో ఆలయాన్ని పరి శుద్ధంచేసి, దసరా ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బాల సుబ్రమణ్యం, అమరావతి సురేష్, డిష్ బాబు, బొగరపు కృష్ణమూర్తి, కాశీ ప్రసాద్ సంఘ సభ్యులు ,మహిళా మూర్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## కృష్ణ యానాది కాలనీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని రామకృష్ణాపురం గ్రామపంచాయతీ, కృష్ణ యానాది కాలనీ యందు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ల ఆదేశంలో మేరకు వెనక బడిన షెడ్యూల్ తెగల ఆ గ్రామంలోని ప్రజల సమాచారాన్ని ప్రతి ఇంటికి వెళ్లి సేకరించడం జరిగింది. శనివారం మండల అధికారులు ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రవణ్ కుమార్ కలిసి ఆ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు ప్రజల యొక్క వ్యక్తిగత సామాజిక అవసరాలను గుర్తించడం జరిగింది. అలాగే గ్రామంలో సర్వే కూడా చాలావరకు పూర్తి చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. దీంతో గ్రామస్తులు గ్రామంలో పర్యటిస్తున్న అధికారులకు సామాజిక అవసరాల కోసం గ్రామంలో రేషన్ కార్డు, ఆధార్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్స్ కరెంటు కనెక్షన్ , మరుగుదొడ్లు గ్యాస్ కనెక్షన్లను లేని అర్హులైన ప్రతి కుటుంబానికి అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూది వెంకటేష్, వెలుగు ఏపీఎం చిరంజీవి, ఉపాధి హామీ ఏపీవో గుణశేఖర్, పంచాయతీ కార్యదర్శి హబీబ్, సచివాలయ సిబ్బంది స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుప్పంలో దస్తావేజు రైటర్ల పెన్ డౌన్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల యందు రిజిస్ట్రేషన్ శాఖలో ప్రవేశపెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 వర్షన్ విధివిధానాలలో లోపాలను సరి చేయాలని, ఓ.టీ.పీ విధానం కారణంగా దస్తావేజు తయారీలో ఆలస్యం కావడం కాకుండా, పలు దస్తావేజులు అర్ధాంతరంగా నిలిచిపోతోంది అని దస్తావేజు రైటర్లు కుప్పం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద శుక్రవారం, శనివారం పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. దీని వల్ల రిజిస్ట్రేషన్ శాఖకు వస్తున్న ఆధాయానికి గండిపడుతోందని,మారు మూల ప్రాంతం కావడంతో సరిహద్దు ప్రాంతాల నుంచి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధారు ఫోన్ నెంబరు లింకు చేసుకోలేక ఓటీపీ విధానం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. అంతే కాకుండా పీడీఈ (పబ్లిక్ డేటా ఎంట్రీ) విధానాన్ని ప్రోత్సహిస్తూ, ఇంతకు ముందు ఉన్న ఎడిటింగ్ విధానాన్ని కొనసాగించాలంటూ రాష్ట్రం వ్యాప్తంగా దస్తావేజు లేఖరుల సంఘం పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది అని పేర్కొన్నారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాకుండా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నంగా దస్తావేజు లేఖరుల సంఘం పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అని తెలిపారు.

## జాండ్లపేటలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కే పి అగ్రహారం పంచాయతీ పరిధిలో ఉన్న జాండ్లపేట గ్రామంలో శనివారం శనివారం జరిగిన "స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్ర మంలో ఎంపీడీవో చంద్రమౌళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది ప్రతి పౌరుడి మౌలిక బాధ్యత అని, "స్వచ్ఛత లేకుండా ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యం కాదు" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, తమ ఇళ్ల నుంచి వీధుల దాకా పరిశు భ్రతను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామస్తులతో కలిసి ర్యాలీగా వెళ్లి గ్రామ పరిసరాల్లో మొక్కలు నాటడం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో గ్రామస్తులు చూపిన ఉత్సా హాన్ని అభినందించారు. పరిశుభ్రమైన వాతావరణంతో పాటు పచ్చదనం పెంపొందిం చుకోవడం కూడా సమాజం బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీ డీవో మధుసూదన్, స్థానిక సర్పంచ్ శేఖర్, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుడా చైర్మన్ పదవికి సమర్థవంతమైన వ్యక్తి డాలర్స్ డాక్టర్ దివాకర్ రెడ్డి

**- దయ, దానగుణం దివాకర్ రెడ్డి ఆస్తులు..**

**- మాజీమంత్రి పరసారత్నం..**



**తిరుపతి, మేజర్ న్యూస్ :** 9 నియోజకవర్గాలు, 7 మున్సిపాలిటీలు 1 కార్పొరేషన్ పరిధిలో ఉన్న తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి సమర్థవంతమైన వ్యక్తి డాలర్స్ దివాకర్ రెడ్డి గా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ పదవి ఆయనకు ఇచ్చారని మాజీమంత్రి పరసారత్నం కొనియాడారు. తిరుపతిలోని మాజీమంత్రి పరసారత్నం నివాసంలో శనివారం తెలుగుదేశం పార్టీ, దళిత, ప్రజా సంఘాల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, దళిత ప్రజా సంఘాల నాయకులు దివాకర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ మంచి నడవడిక దయ,దానగుణం సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తి డాలర్స్ దివాకర్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన సమర్ధతను మెచ్చుకొని తుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని చెప్పారు. ఆయన హయాంలో తిరుపతి నగరంతో పాటు తొమ్మిది నియోజకవర్గాలు అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో ఐదేళ్లలో చేసే అభివృద్ధి పనులను చేశానని అదేవిధంగా 40 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించానని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు చేశానని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ,దళిత,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## త్రోబాల్ పోటీలకు ప్రశాంత్ స్కూల్ విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 35వ జాతీయ స్థాయి జూనియర్ త్రో బాల్ ఛాంపియన్షిప్ 2025-26 పోటీ లకు జిల్లా నుండి టాటా నగర్‌లోని ప్రశాంత్ స్కూల్ విద్యార్థులు కిరణ్ కుమార్, రేహాన్ షేక్, నవదీప్‌లు ఎంపికయ్యారని ఆ సంఘం కార్యదర్శి చీనేపల్లి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ నెల 24 నుండి 27 వరకు బెంగళూరులో జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని తెలియజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో ప్రోత్సాహం అందిస్తున్నామని ప్రశాంత్ స్కూల్ చైర్మన్ వి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తమ స్కూల్ తోపాటు ప్రభుత్వ పాఠశాలలోని ప్రతిభగల పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్లు వి.ప్రశాంత్ రెడ్డి, వి. వివేక్ రెడ్డి, ప్రిన్సిపాల్ లక్ష్మిశ్రీ అభినందించారు.

## బాలికలకు సైకిళ్లు పంపిణీ



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ నందు ఇంటర్ మీడియట్ చదువు తున్న 28 మంది బాలికలకు గ్లోబల్ కంపాషన్ ఐ.ఎన్ .సి (యు.ఎస్.ఎ) కె.ఉమ వారి సహకారంతో షేర్ జీషస్ వర్డ్ మినిస్ట్రీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్. ఎల్.జోషఫ్ దంపతుల ఆధ్వర్యంలో సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎ.పి లలిత తెలియజేశారు. వీటి విలువ సుమారు రెండు లక్షలు రూపాయలు ఉంటుందని ఆమె తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్.జోషఫ్ దంపతులు గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు సుమారు నాలుగు లక్షల యాభై వేల రూపాయలు విలువ గల ల్యాబ్ మెటీరియల్స్, యూనిఫారం, స్టడీ మెటీరియల్స్ కాలేజి విద్యార్థులకు అందించారన్నారు. పిఆర్‌టి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి మాట్లాడుతూ మన పాఠశాలలో సి.మహేష్ పనిచేయడం కాలేజి అభివృద్ధి కి వారి కృషిని ప్రశంసించారు. అంకితభావంలో పనిచేసే ఇలాంటి అధ్యాపకులు ఇక్కడ పనిచేయడం చాలా సంతోషంగా ఉందని మండల విద్యాశాఖ అధికారులు టి.రుక్మిణమ్మ, హెచ్.ఎల్.ఎన్.ప్రసాద్ హర్షం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్ రెడ్డి, దామోదర్ రెడ్డి,మధుసూదన్, కనకాచారి,సుధాకార్,రాజేశ్వరి, మదన్ మోహన్ రెడ్డి, సుల్తాన్, అరుణ,ఆశ రమాదేవి, కె.భారతి, షణ్ముగం, చిన్నదొరై, భారతి, మంజులత, మంజుల, రంగనాథం,చిట్టిబాబు, రాకేష్,అక్తర్, బాలికలు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా రఫీ



**తిరుపతిరూరల్, మేజర్‌న్యూస్:** ఇండియన్ హ్యూ మన్ రైట్స్ యాంటీ కరప్షన్ సెల్ ఎ.పి.స్టేట్ మై నారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా తిరుపతి టిడిపి మైనా ర్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ ఎన్ని కయ్యారు. శుక్రవారం ఇండియన్ హ్యూమన్ రై ట్స్ యాంటీ కరప్షన్ సెల్ రాష్ట్ర కార్యాలయంలో ఆల్ ఇండియా అధ్యక్షులు మురళి ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కమిటీలో ఏపీస్టేట్ మైనారిటీ నూతన అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫీ, నూతన జనరల్ సెక్రటరీగా షేక్ మస్తాన్‌ని ఎన్నుకున్నారు. సమావేశం లో ఆల్ ఇండియా అధ్యక్షులు డా.ఎకాంబపాకం మురళిగారు మాట్లాడు తూ ఈ కమిటీలో ఎన్నికైనవారు మానవ హక్కుల గురించి వారు తెలు సుకుని అవగాహన కార్యక్రమాలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎ.పి. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకణాల వినోద్ కుమార్, తిరుపతి నగర ప్రెసిడెంట్ ఎస్. దేవప్రసాద్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి దసరా సెలవులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు దసరా సెలవులు సోమవారం నుంచి వచ్చేనెల 2వ తేదీవరకు సెలవులు ప్రకటిస్తూ డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, లేనిపక్షంలో ప్రభుత్వ ఉత్తర్వులను దిక్కరించి తరగతులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గుంతలు పూడ్చండి మహాప్రభో

**- ఉపాధ్యాయుల నిరసన**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రోడ్డులో పడిన గుంతలు పూ డ్చండి మహాప్రభో…అని ఉపా ధ్యాయులు మండలంలోని కత్తార్లపల్లె గ్రామం వద్ద శనివారం రోడ్డుపై తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నిత్యం విపరీతమైన రద్దీ వున్న పుంగనూరు- బెంగళూరు రోడ్డు మండలం లోని కత్తార్లపల్లె వద్ద రోడ్డులో అతిపెద్ద గుంతలు ఏర్పడి వాహన దారులు, పాదచారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోయకొండకు వెళ్లే భక్తులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పుంగనూరు పుంగమ్మ చెరువు కట్ట నుంచి కత్తార్లపల్లె వరకు దాదాపు 3 కిలో మీటర్లు వరకు అధ్వా న్నంగా వున్నదని, కనీసం కత్తార్లపల్లె దగ్గర ఏర్పడిన అతిపెద్ద గుంత లను త్వరితగతిన పూడ్చి ప్రమాదాలను నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనాథ్ రెడ్డి,గోపి, జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీధర్, ప్రసన్నలక్ష్మి, బాబాజాన్, అమర్నాథ్, ము రళి, సరస్వతి అన్నదొరై, రఫీ, ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొన్నారు.

## చిత్తూరు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి, శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన, పూలగుచ్ఛం అందజేశారు. నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇద్దరు అధికారులు పరస్పరం శుభాకాంక్షలు తెలిపుకున్నారు. జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట పరిపాలనలో సమన్వయంతో ముందుకు సాగేందుకు చిత్తూరు కలెక్టర్‌తో కలిసి కృషి చేస్తానని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.

## వన వేణుగోపాలస్వామికి విశేష పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణు గోపాల స్వామికి విశేష పూజలు చేశా రు. మొదటి శనివారం ను పురస్కరిం చుకొని స్వామివారిని ప్రత్యేకంగా అలం కరించారు. స్వామి వారికి పాలాభిషేకం తో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# తిరుమల పవిత్రత, ప్రశాంతత కాపాడటం మనందరి బాధ్యత అదనపు ఈఓ



**తిరుమల మేజర్‌న్యూస్:** తిరుమల పవిత్రత, ప్రశాంతత కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా భక్తులకు సరైన సమాచారం అందించే విషయంలో మీడియా పాత్ర మరింత కీలకమైనదని టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శనివారం టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణతో కలిసి మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మీడియా ప్రతినిధుల నుండి ప్రయోజనకరమైన సూచనలను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా వేగంగా పెరుగుతోందని, కానీ చాలామంది యూట్యూబర్లు భక్తులకు సరైన సమాచారం ఇవ్వకుండా, అవాస్తవమైన ఆధారరహిత వార్తలతో గందరగోళానికి గురి చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి తప్పుడు వార్తలు ప్రపంచవ్యాప్తంగా ఉండే శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు. తిరుమల కొండల పవిత్రతను కాపాడటం, టీటీడీ కార్యక్రమాలను ప్రోత్సాహించే విషయంలో మీడియాపై ఎంతో బాధ్యత ఉందని అభిప్రాయపడ్డారు. తిరుమలలో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న మీడియా ప్రతినిధులకు తిరుమలలో జరుగుతున్న అభివృద్ధిపై, భక్తులకు టీటీడీ అందిస్తున్న విశేష సేవలపై ఎంతో అవగాహన ఉంటుందని తెలిపారు. టీటీడీపై అసత్య కథనాలతో దుష్ప్రచారం చేసే వారిని నియంత్రించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవాలను ప్రజలకు చేరవేయాలని కోరారు. ఈ సమావేశంలో డీఎఫ్వో ఫణికుమార్ నాయుడు, సీపిఆర్వో డాక్టర్ టి.రవి, వీజీవోలు రామ్‌కుమార్, సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ముక్కంటి సేవలో స్వామి అమృతానంద

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లోని శారద శార్వగ్య పీఠం పీఠాధిపతి జగద్గురు ఆనంద్‌స్వామి అమృతానంద జి.మహారాజ్ శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. శిష్యబృందంతో కలిసి ఆలయానికి విచ్చేసిన స్వామీజీకి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. రాహుకేతు పూజలు చేయించుకున్న అనంతరం అమృతానంద స్వామీజీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. మృత్యుంజయ మండపంలో వారికి వేద పండితుల ఆశీర్వచనం ఇప్పించారు. యు.బాపిరాజు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓలు మోహన్, విద్యాసాగర్ రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, ఏపిఆర్ఓ రవి పాల్గొన్నారు.

# రేపటి నుంచి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** దసరా సందర్భంగా కొత్తవీధిలో వెలిసిన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వేడుకగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలక మండలి చైర్మన్ పామిడి సత్యనారాయణ. ఉత్సవ కమిటీ కన్వీనర్ దిండుకుర్తి నరసింహులు తెలిపారు. ఈ మేరకు శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేకంగా దసరా ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి 13 రోజుల పాటు వైభవోపేతంగా వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు ఉదయం 7 గంటలకు అమ్మవారికి అభిషేకం, అనంతరం నివేదిన ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.. ఉభయదాతల సహకారంతో ప్రతి రోజు ఆలయంలో మూలవిరాట్తో పాటు ఉత్సవ మూర్తిని రోజుకొక అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అక్టోబర్ 2వ తేదీన ఉదయం ఆలయం నుంచి అమ్మవారిని ఊరేగింపుగా రామచంద్ర పుష్కరిణి కట్టపైకి వేంచేపు చేసి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి ఆలయం చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు శిరీష, శ్రీధర్, హేమరాజ్, రవిచంద్రశేఖర్, జీకే. రాణి, వీవీపీ గుప్తా, సతీష్ పాల్గొన్నారు.




జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

**బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నాని**

**మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రి ఉత్సవాల**

**గోడ పత్రిక ఆవిష్కరణ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరిలో వెలసిన గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను ఆయన శనివారం సాయంత్రం పరిశీలించారు అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. నూతన పాలక మండలికి తగు సూచనలు చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆలయ కమిటీతో కలిసి శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, అర్చకులు, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలపై ఆలయ అధికారులు పాలకమండలి చైర్మన్‌తో ఎమ్మెల్యే పులివర్తి నాని సమీక్ష సమావేశం నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలకు సంబందించి ఆలయ ఈఓ, చైర్మన్, కమిటీ సభ్యులు,భక్తుల నుంచి సూచనలు సలహాలు స్వీకరించారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ ఈఓ, చైర్మన్ కు పలు సూచనలు చేసారు. ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదం పంపిణీ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆలయ పరిసరాలలో శానిటేషన్, పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేసారు. పార్టీలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మూలస్థాన ఎల్లమ్మ వారికి వెండి తాపడంతో కూడిన గజ వాహనంను వితరణ చేయనున్న చంద్రగిరి పట్టణానికి చెందిన రాజు గోపాల్ శెట్టి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పులివర్తి నాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మమత, చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, తహశిల్దారు శివరాం సుబ్బయ్య, యంపిడీఓ వెంకటరత్నం నాయుడు, ట్రాన్స్‌కో ఇఇ చిన్నప్ప రెడ్డి, హౌసింగ్ డిఇ శ్రీరాములు రెడ్డి, గ్రామ పంచాయతీ ఈఓ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ మార్కటంటింగ్ చేర్మటన్ గౌస్ బాషా, సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, దుబాసి రామ్మూర్తి, సింగిల్ విండో చైర్మన్ రాజులుగారి వినోద్, సక్కరీరు ధనంజయ రెడ్డి, కొండూరు ప్రవీణ్, మండే రావు, మండల స్థాయి అధికారులు, కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

సూళ్లూరుపేట నియోజకవర్గం :
1.తడ

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ఉద్యమం విజయవంతం

- మన ఓటును కాపాడుకుందాం
- ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం
- ప్రజలకు కాంగ్రెస్ నేతల పిలుపు




**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** దేశంలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు శనివారం తిరుపతి పాత నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజల నుంచి మద్దతు లభించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన నియంతృత్వ పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అవమానపరిస్తోందని ప్రజల ఓటు హక్కును దోచుకుంటోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నిస్తున్న వారి ఓట్లను గల్లంతు చేస్తూ లేని వారి ఓట్లను ఓటర్ల జాబితాలోకి ఎక్కించి దొంగ ఓట్లతో మూడోసారి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దీనిని అరికట్టడానికి కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేయడం హర్షణీయమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్న అధికారులు, ఏజెంట్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమానికి ప్రజలు మద్దతు తెలిపి భాగస్వాములు కావాలని, తమ ఓటు హక్కును కాపాడుకోవాలని, బిజెపి అరాచకాలను తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి, చిత్తూరు శివశంకర్,కేకేసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర మోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కేజే నాయక్, ఎన్ ఎస్ యు ఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి కళందర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త ఐరాలలోకెష్ రెడ్డి, ఎస్సీ విభాగం నాయకులు నరేంద్రబాబు, తిరుపతి నగర కమిటీ ప్రధాన కార్యదర్శులు శివకుమార్, తలారి గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె ధవన్ కళ్యాణ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బాబు, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్‌జిఎఫ్ఐ క్రీడా పోటీల్లో కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**కుప్పం,మేజర్ న్యూస్:** మండల స్థాయిలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఐ క్రీడా పోటీలలో కుప్పం నారాయణ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్ మరియు మురళి పేర్కొన్నారు. ఇందులో ఖో ఖో అండర్ 14 విభాగంలో బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించారు. అండర్ 14 విభాగంలో బ్యాడ్మిటన్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా అండర్ 17 విభాగంలో బాలుర జట్టు ఖో ఖో నందు ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను నారాయణ పాఠశాల డిజిఎం కొండలరావు, చిత్తూరు జిల్లా నారాయణ పాఠశాల ఏజిఎం పని కుమార్, ఆర్ ఐ ప్రసాద్, కో ఆర్డినేటర్ మునిరెడ్డి తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఏజీఎం బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ ,ఏవో నరేష్, ఏడి ప్రదీప్ మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి మైకు సెట్టు వితరణ

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మారంసెట్టి శారద కుటుంబ సభ్యులు మారంసెట్టి సాయి కళ్యాణ చక్రవర్తి,సురేఖ,జ్ఞాపిక, చార్వి లు 13 వేల రూపాయల విలువ చేసే మైకు సెట్టును సంస్థ ప్రతినిధులు హేమంత్ శర్మ,విక్రమ్ వర్ధన్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులు సులభాదేవి, అమలాంబా సమేత పరిపూర్ణానంద స్వామి,శకుంతల కు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ దాతల దాతృత్వం తో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు.దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర భజన సమాజం వారు భజనలు చేశారు. విచ్చేసిన భక్తులకు ప్రసాదవితరణ చేశారు. కార్యక్రమంలో దీవి సమర్ధ్,గురువులు వెంకటసుబ్బయ్య, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పరిరక్షణతోనే మానవ మనుగడ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మొక్కలను నాటడం ప్రతి వ్యక్తి ప్రధాన బాధ్యత కావాలని, మానవ మనుగడకు మొక్కల పరిరక్షణే శరణ్యమని ఎస్పీడబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మొక్కలు నాటడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ స్ 1 అధికారిణి డాక్టర్లు.కృష్ణవేణి, సాయికుమారి, సునీత, వసుధ, యామిని, వరప్రసూన, పద్మావతి, వరలక్ష్మి, టి.కె. పద్మజ, కస్తూరి, శోభ, విద్యార్థినిలు పాల్గొన్నారు.




# పర్యావరణం ప్రతి ఒక్కరి బాధ్యత




**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ఒక బృహత్తమైన కార్యక్రమం ద్వారా రాష్ట్రం మూడవ శనివారం నిర్వహిస్తుందని విధితమే. అందులో భాగంగా బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, అధ్యాపకు బృందం ర్యాలీ నిర్వహించారు. గ్రామపంచాయతీలో స్వచ్ఛ్ గ్రామం అనే కార్యక్రమం ద్వారా స్థానిక కొత్తపాలెం వద్ద తుడా పార్కు లో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా పంచాయతీ సిబ్బంది ,స్థానిక ప్రజలు గ్రామస్తులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఆంధ్రప్రదేశ్‌గా మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకొని వచ్చిందని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఒక మొక్కను నాటాలని విజ్ఞప్తి చేశారు. ఒక మొక్కను నాటకం ద్వారా మానవాళి భవిష్యత్తును మనం కాపాడుతున్న వచ్చుని, వాయు కాలుష్యాన్ని తగ్గించవచి, అదేవిధంగా ప్లాస్టిక్ భూతం పెను ప్రమాదంగా తయారయిందని, వీటి పరిష్కారం కోసం మొక్కలు నాటాలని,ప్రకృతి వనరులు మనమే కాపాడుకొని సమక్షంచాలని చెప్పారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండో తేదీ వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ మన పరిసరాలతో పాటు, బహిరంగ ప్రదేశాలను పారిశుద్ధ్యంగా ఉంచుకోవాలని తద్వారా మన యొక్క గ్రామం పట్టణం రాష్ట్రం దేశం స్వచ్ఛంగా ఉంటుందని చెప్పారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ అంశాం పైన సచివాల సిబ్బంది పంచాయతీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకు బృందం వేణుగోపాల్ ,భారతి, వరలక్ష్మి, కస్తూరి, చిత్ర ,గీత, వేణుగోపాల్ రెడ్డి, జయదేవ్, రామ్మోహన్, మునీంద్ర, శశి కపూర్ కన్నయ్య కోమలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇన్వెస్టిచర్ వేడుక

శాంతిపురం, మేజర్‌న్యూస్: నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇన్వెస్టిచర్ వేడుక ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోబెల్ స్కూల్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అధికారికంగా కొన్ని పాత్రలు, బాధ్యతలను అప్పగించే ఒక ఉత్సవం అని ప్రధాన విద్యార్థులు, హౌస్ కెప్టెన్‌లు వంటి విద్యార్థి నాయకులకు వారి బాధ్యతలను అధికారికంగా అప్పగించడం, క్రమశిక్షణ, నాయకత్వం వంటి విలువలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ఒక ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ నాయకత్వానికి విద్యార్థులలో విలువలను పెంపొందించడం, సమగ్రత, క్రమశిక్షణ, సేవ వంటి విలువలను పెంచడానికి ఇది దోహద పడుతుందని పాఠశాల విద్యార్థులలో ఐక్యత, స్ఫూర్తిని పెరుగుతుందన్నారు.హౌస్ కెప్టెన్‌లు గా ఎంపికైన విద్యార్థులకు వారికి గౌరవ సూచకంగా చిహ్నాలు, బ్యాడ్జ్‌లు అందించారు. అనంతరం విద్యార్థి నాయకులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తామని ప్రమాణం చేస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్, మండల టిడిపి అధ్యక్షులు ఉదయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, సినీ యాక్టర్ జెమినీ కాంత్, ఎంఈఓ చంద్రమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి, నోబెల్ స్కూల్ ఫౌండర్ నారాయణప్ప మరియు పలువురు పాల్గొన్నారు.




## ఎస్‌ఎల్‌ఎన్ హై స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న లక్ష్మీ నరసింహా పాఠశాలలో శనివారం ఘనంగా దసరా పండుగ వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలోపాఠశాల డైరెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటామని తెలియజేశారు. పాఠశాలలో విజయదశమిలో భాగంగా విద్యార్థులు వివిధ అమ్మవారి వేషధారణలో కనిపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులలో ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు దిలీప్ కుమార్, ధనుంజయ రెడ్డి, పురుషోత్తం, హెడ్ మిస్సెస్ హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ట



## జేశాప్ తిరుపతి జిల్లా నూతన అధ్యక్షుడిగా విజయ్ యాదవ్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోనే ఏకైక జర్నలిస్టు క్రీడా సంఘం గా గుర్తింపు పొందిన జేశాప్ (జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ) ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. జేశాప్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, తిరుపతి జిల్లా ఇంచార్జ్ నరేష్ ఆదేశాల మేరకు శుక్రవారం తిరుపతి కరకంబాడి రోడ్డులోని సివి క్రికెట్ అకాడమీలో జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేశాప్ గత జిల్లా కమిటీ అధ్యక్షులు తిరుపతి ఆంధ్రప్రభ రిపోర్టర్ పులుగూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కాళహస్తి సాక్షి రిపోర్టర్ ఎన్.శ్రీనివాసులు సమక్షంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే నూతన జిల్లా కమిటీని వారు ప్రకటించారు. జేశాప్ ఉమ్మడి తిరుపతి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా విజయ యాదవ్ (జీ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా నారా హరిబాబు(ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా నరేష్ రెడ్డి (సాక్షి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా పి.సుబ్రహ్మణ్యం (సాక్షి), దుగ్గాని ప్రసాద్(యాక్ట్) నెల్లూరు శ్రీనివాసులు (సాక్షి), ఉప కార్యదర్శులుగా కామేశ్వరయ్య(ప్రజాశక్తి), శ్రీనివాసులు (సాక్షిటీవీ), సుబ్రహ్మణ్యం (ఆంధ్రజ్యోతి), ప్రసాద్ (సాక్షి టీవీ), సీనయ్య(ఆంధ్రప్రభ) ఎన్నిక కాగా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నాగార్జున, ప్రతాప్ కుమార్, చిన్నబాబు, మునిశేఖర్, అమర్నాథ్, విజయ్ కుమార్, మునికృష్ణారెడ్డి, భాస్కర్, లోకేష్ రాజు, సతీష్ కుమార్, తులసి రామ్, జగదీష్, మనోహర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయిన వారిలో ఉన్నారు.






## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రయివేటికరణ దారుణం

**గూడూరు మేజర్‌న్యూస్ :** వైద్య కళాశాలలను ప్రయివేటికరణ దారుణమని సీపీఐ నాయకులు ధ్వజమెత్తారు. శనివారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎం. సునీల్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్య ప్రయివేట్ పరం చేసేశారని, వైద్యం కూడా ప్రయివేటికరించేదుకు పూనుకుంటే ఊ రుకోబోమన్నారు. గత పాలకులు రాష్ట్రంలో ఐదు వేల కోట్లు అప్పు తెచ్చి మరీ 17 వైద్య కళాశాలలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటే కూటమి ప్రభుత్వం వాటిని ప్రయివేటీకరించేందుకు పూనుకోవడం దారుణమన్నారు. బీకేఎంయూ నియోజకవర్గ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసమూర్తి, ఇన్సాఫ్ డివిజన్ నాయకులు ఇలియాజ్ మాట్లాడుతూ అప్పట్లో ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకించి ప్రస్తుతం అధికారంలోకి రాగానే వైద్య కళాశాలలు కూడా ప్రయివేటు పరం చేయడం సరికాదన్నారు. వెంటనే వైద్య కళాశాలల ప్రయివేటికరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జామలుల్లాహ్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేశ్వర్లు (సీవీఎల్), భవనం నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, సంతకాలు సేకరణ - కాంగ్రెస్ పార్టీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారంగా నిర్వహిస్తున్నటువంటి, దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే మహత్తర కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి, కాంగ్రెస్ పార్టీ మాజీ తిరుపతి జిల్లా జనరల్ సెక్రెటరీ హరి, వారి సూచనల మేరకు సూళ్లూరుపేటలో సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొంగ ఓట్లను అరికట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా నడుస్తున్న రాహుల్ గాంధీ పోరాటానికి బలాన్ని చేకూర్చే విధంగా, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరిగే సంతకాలు సేకరణ కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహిస్తారని షేక్ కరీముల్లా తెలిపారు. కార్యక్రమంలో సాధారణ ప్రజలు తమకు తాము సొంతంగా వచ్చి సంతకాలు చేశారు.



## పోషణ పక్వాడ్ వేడుకలు

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో 189 కొత్తపల్లి గ్రామపంచాయతీ నందు పోషణ పక్వాడ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శ్యామ సుగుణ కుమారి, సర్పంచ్ పెరిల్లా పాల్గొన్నారు. అంగన్వాడి కేందఅంగన్వాడి సూపర్ వైజర్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శ్యామ్ సుగుణ కుమారి మాట్లాడుతూప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషణ అభయాల్లో భాగమై ఆరోగ్య పోషణ బలవర్ధమైన ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు..మహిళలు పోషకాహార స్థితిలో పెరుగుదల సాధించడం ప్రధానమంత్రి పోషణ అభియాన్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. అప్పట్నుండి మహిళా శిశు వృద్ధి మంత్రిత్వ శాఖ పోర్షన్ పదార్థాలను జరుపుతుందన్నారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందించేటట్లు చూపించారు. ఆరు సంవత్సరాల లోపల పిల్లలను బరువు ఎత్తు వారి స్థితి సాధారణ స్థితికి వచ్చేటట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయడం జరిగిందన్నారు. గర్భం నిర్ధారణమైన వెంటనే పోషకాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పంతులుగా జన్మిస్తారని గర్భవతులకు సూచించారు. సర్పంచ్ పెరిల్లా మాట్లాడుతూ పౌష్టికాహారంలో పోషణ విలువలను పెంపొందించడమే ఈ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈనెల అంగన్వాడి కేంద్రాల వద్ద పెరుగుదల బిడ్డలను ఎత్తు,మరియు బరువులను, పరీక్షించుకోవాలన్నారు పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాల వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ తోయజాక్షి . , అంగన్వాడి టీచర్ రాణి, గౌరీ,నిర్మల ఆశా వర్కర్లు, హెల్పర్, గర్భవతులు పాల్గొన్నారు.



## శక్తివంతమైన కుటుంబానికి ఆరోగ్యవంతమైన మహిళను అందిద్దాం

### - డాక్టర్ బి అనిల్ కుమార్ నాయక్

**యాదమరి, మేజర్‌న్యూస్:** కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండాలంటే మొదటగా మహిళ ఆరోగ్యం ప్రధానమని అది గుర్తించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళా ఆరోగ్యం పట్ల దృష్టి సారిస్తూ ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం అనే నినాదంతో ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండు గాంధీ జయంతి వరకు ప్రత్యేక వైద్య శిబిరాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా శనివారం యాదమరి మండలంలోని మాధవరం లో జరిగిన స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ బావి భారతం బాగుండాలంటే అది మహిళా ఆరోగ్యంతోనే సాధ్యమన్నారు.మహిళలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల నుంచి వారిని రక్షించే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మహిళలకు పెద్దపీట వేస్తూ వారికి రక్తపోటు,మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు చేస్తామన్నారు.ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందాలని కోరారు.ఈనెల 25వ తేదీన నైపుణ్యం గల వైద్యులతో యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని మండలంలోని ప్రజలందరూ హాజరై వైద్య సేవలు పొందాలని డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వారి ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. ఆరోగ్య పరీక్షలు కిశోర బాలికల ఆరోగ్య పరీక్షలు చేయవ్యాధి స్క్రీనింగ్ మానసిక వైద్య సేవలు ఆయుష్ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిహెచ్ఓ శ్రీనివాసమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం రెడ్డి,హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాణి, హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాద రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పీలు దివ్యశ్రీ,భానుప్రియ,లోకేశ్వరి, దుర్గా ప్రసన్న, విష్ణు ప్రియ, సౌందర్య, మహిళా ఆరోగ్య కార్యకర్తలు భాగ్యమేరి, గజలక్ష్మి, అపర్ణ శిల్ప, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర అంటే బంగారు ఆంధ్రప్రదేశ్ - స్వచ్ఛ ఆంధ్ర అంటే పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** స్వర్ణ ఆంధ్ర అంటే బంగారు ఆంధ్రప్రదేశ్ – స్వచ్ఛ ఆంధ్ర అంటే పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ అని పెద్దపంజాణి మండల అధికారులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పెద్దపంజాణి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కడపల్లి ఎస్టీ కాలనీలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి, మొక్కలు నాటి, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఎస్టి కాలనీలోని సమస్యలను స్థానిక పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ హనుమంతు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర అంటే బంగారు ఆంధ్రప్రదేశ్. స్వచ్ఛ ఆంధ్ర అంటే పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ అని ఈ రెండు పదాల లక్ష్యం ఒక్కటే అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, అన్ని విధాలుగా అభివృద్ధి చెందడమన్నారు. ప్రకృతితో కలిసి జీవించే గొప్ప సంప్రదాయం కలిగిన గిరిజన ప్రాంతాలకు ఒక ప్రత్యేకమైన సంస్కృతి, చరిత్ర ఉన్నాయని అన్నారు. పరిశుభ్రతా లోపం, సరైన పారిశుధ్య నిర్వహణ వ్యవస్థ ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకునేందుకు సచివాలయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇళ్లలో మరుగుదొడ్లు నిర్మించుకోవడం వల్ల బహిరంగ మల విసర్జన సమస్య తగ్గుతుందని, దీంతో వ్యాధులు దూరమవుతాయని కాలనీవాసులకు తెలియజేసి దీనికి ప్రభుత్వంఆర్థిక సహాయం అందిస్తోందని కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



గ్రామంలో చెత్తను ఒక చోట వేయాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి, చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు.బావులు, చెరువులు, నదులు కలుషితం కాకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అనేది అందరి బాధ్యతని దీనికి ప్రభుత్వం సహాయం చేస్తూఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, ఇంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాకలని పిల్లలకు పరిశుభ్రత గురించి నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం గ్రామాల్లో అనారోగ్యం తగ్గి పిల్లలు ఆరోగ్యంగా ఉండి గ్రామం అందంగా, పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చడానికి స్వచ్ఛందంగా పనిచేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ మురుగేషన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లత, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వీఆర్వో బాలాజీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సందడిగా కళాంగిణి వేడుక

## ఐఐటీలో ఆర్ట్ వర్క్ షాప్ విజయవంతం



**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు తిరుపతి ఐఐటీలో శనివారం ఆర్ట్ వర్క్ షాప్ సందడిగా సాగింది. ఐఐటీకి సంబంధించి ఆర్టిస్టాది ఆర్ట్ క్లబ్ ఆధ్వర్యంలో శని, ఆదివారాలు రెండు రోజులపాటు తలపెట్టిన కళాంగిణి వేడుక మొదటి రోజైన శనివారం ఉల్లాసం పూరిత వాతావరణంలో జరిగింది. ఐఐటి, ఐసర్ విద్యా సంస్థలకు చెందిన ఔత్సాహిక విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తిరుపతికి చెందిన మహిళా ఆర్టిస్టులు రాగిమాను శ్రీదేవి, జి.గాయత్రీ దేవి, బత్తుల అర్చన, ఎస్.లావణ్యలు వర్క్ షాప్ లో పాల్గొని ఐఐటి, ఐసర్ విద్యార్థిని విద్యార్థులకు పెయింటింగ్ లో మెళకువలు నేర్పించారు. ఆ ఆర్టిస్టులు ఫ్లోరల్, సీనరీ, పాట్ అడోర్మెంట్, పేపర్ డెకార్ తదితర అంశాల్లో విద్యార్థిని విద్యార్థులకు టిప్స్ నేర్పడంతో పాటు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ అడ్వైజర్ పంచేటి జష్వవ్, ఆర్ట్ క్లబ్ హెడ్ అర్నా రుబీన్, మెంటర్ రోహన్ రతన్, క్లబ్ సభ్యులు బిఎస్ఎన్ కౌశిక్, రిషికేశ్ రెడ్డి, సాత్విక్ పిల్యానం, జి.హర్షవర్ధన్, రూబితా రంగనాథన్, సిద్ధార్థ గుంటూరు, నాగ శ్వేత, శ్రీవర్షిని, రుతిక, ప్రేక్షి ధర్నే, వీరసాయి సంతోష్, మౌర్య అబ్బదాసరి, లక్ష్మీ చైతన్య, మేఘ్ మెహతా తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఐఐటి, ఐసర్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ట్ వర్క్ షాప్ నిర్వహణతో ఐఐటి ప్రాంగణంలో సందడి నెలకొంది.

# కెనమాకులపల్లెలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర



**శాంతిపురం మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశముల మేరకు శాంతీపురం మండలమునందు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము నిర్వహించడమైనది అని అన్నారు. కెనమాకులపల్లె గ్రామం లో జరిగిన మొక్కల నాటే కార్యక్రమంలో ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం మండలము నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను మరియు అధికారులను భాగసౌమ్యం చేసి పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని, అలాగే గ్రామలలో పచ్చధనం పెంపొందించుటకు చెట్లను నాటి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుటకు తగిన చర్యలు తీసుకున్నామని, అలాగే ప్రభుత్వ కార్యాలయములలో, వీధులలో, బస్టాండులలో పరిశుభ్రతను పాటించి, మండలము పరిశుభ్రంగా వుండేందుకు తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివయ్య, పంచాయతీ కార్యదర్శి స్వాతి, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, సర్పంచులు విజయరామిరెడ్డి, ఏవి జయరాం మరియు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## శివుని సేవలో కేరళ హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** కేరళ హైకోర్టు జడ్జి జస్టిస్ బసంత్ బాలాజీ శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మ వాళ్ళ దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో వేదపండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఏఈఓ మోహన్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం ఇన్స్పెక్టర్ సుదర్శన్ ఏపీఆర్ఓ రవి స్థానిక కోర్టు అధికారులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయాలే మా ఆశయాలు పేట బ్రదర్స్

**తొట్టంబేడు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో మన పర్యావరణం మన బాధ్యత" అనే కార్యక్రమం ద్వారా నెలలో మొదటి శనివారం మరియు మూడవ శనివారం రోజున మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీ సచివాలయంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి ,ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, దినేష్,గంధం శ్రీను, నవీన్, మనీ, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, భాను ప్రకాష్ , చంబేటి జానీ, తదితరులు పాల్గొన్నారు.

## కోకో విజేతగా పుధిపట్ల పాఠశాల విద్యార్థులు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** కోకో విజేతగా పుదీపట్ల పాఠశాల విద్యార్థులు నిలచారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కోకో పోటీలు జరిగాయి. హెూరా హెూరి పోటీలలో భాగంగా పులిపట్ల ప్రధమ స్థానం, మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారు. అండర్ 14 విభాగంలో కోకో పోటీలు నిర్వహించారు. దీంతో ఇరువురి పాఠశాల ల్లోనూ విద్యార్థులను అభినందించారు. కోకోలో మెలకువలు పాటించి విజయాన్ని సాధించిపెట్టిన విద్యార్థులను ఉపాధ్యాయులు స్థానికులు అభినందించారు. మేకల చిన్నేపల్లి పాఠశాలలో పందిళ్ళపల్లి కి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు వినయ్ కోకోలో ప్రతిభ కనబరిచినందుకు అతన్ని అభినందనలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు చెందిన పీఈటీలు ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ్ మా కార్యక్రమాలు




**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ మా కార్య క్రమాలు నిర్వహించారు. చింతమాకులపల్లి, పిఎల్ కొత్తూరులో ఐసిడిఎస్ ఏసీడీపీఓ సుజాత, సూపర్వైజర్ సులోచన ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఏ కొత్తకోటలో సూపర్వైజర్ రాధా ఆధ్వర్యంలో పోషక విలువలను గురించి గర్భవతులు బాలింతలకు వివరించారు. అదేవిధంగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళలు పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## శ్రీ సిటీ డిఎస్పి శ్రీనివాసులు ను కలసిన టిడిపి నేత పరసా రాజ

**తడ మేజర్ న్యూస్:** శ్రీసిటీ డీఎస్పీ శ్రీనివాసులు ను తిరుపతి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు పరసా రాజా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు కు పరసా రాజ శాలువా కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.లా అండ్ ఆర్డర్ ను పరిరక్షించి,డ్రగ్స్ నుంచి విద్యార్థులను కాపాడాలని డీఎస్పీ ని పరసా రాజా కోరారు.వారి వెంట సత్యవేడు నియోజకవర్గ టిడిపి నేతలు భరణి,సుధాకర్,లాయర్ వాకాటి మల్లి కార్జున్,మాజీ ఎంపీటీసీ అరులు,అజిత్తు, చంద్రశేఖర్,అన్బు,సుధీర్ తదితరులు ఉన్నారు.



### సూళ్లూరుపేటపురపాలక సంఘంలో

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా ర్యాలీ

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పురపాలక సంఘంలో శనివారం కమీషనర్ కె. చిన్నయ్య, ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా అనే నినాదంతో పట్టణ ప్రాంతలో ర్యాలీ నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తేదీ:18.09.2025 నుంచి తేదీ:02.10.2025 వరకు "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు సూళ్లూరుపేట పురపాలక సంఘం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇందలో బాగంగా పురపాలక సంఘం కార్యాలయం నుండి స్థానిక పాండురంగ స్వామి గుడి వరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రా, స్వచ్ఛత హి సేవ మరియు అంగీకార్ -2025 ప్రచార అవగాహనా ర్యాలీ నిర్వహించి పట్టణ ప్రజలకు ప్లాస్టిక్ వాడకం , చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని పట్టణ ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల చేత ప్రతిజ్ఞ . చేపించడం జరిగిందని కె.చిన్నయ్య తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేశవ్, స్పెషలిస్ట్, సూళ్లూరుపేట పురపాలక సంఘం శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.వెంకటేశ్వర్లు సచివాలయ పారిశుధ్య మరియు పర్యావరణ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది శానిటరీ మేస్త్రిలు మరియు పరిశుధ్య కార్మికులకు పాల్గొన్నారు.



# తిరుమలలో ఉడిపి పలిమారు మఠాధిపతి

**తిరుమల మేజర్ న్యూస్,** కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కర్ణాటక రాష్ట్రంకు చెందిన ఉడిపి పలిమారు మఠం మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యాధీశ తీర్థ స్వామీజీ శనివారం ఉదయం స్వామివారి నైవేద్య విరామ సమయం అనంతరం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్న శ్రీ శ్రీ శ్రీ విద్యాధీశ తీర్థ స్వామీజీకి టీటీడీ ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఆలయ టీటీడీ అధికారులు ఆలయ మర్యాదలతో ఇస్తికపాల్ స్వాగతం పలికి స్వామివారి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఆలయాం పోటు పెష్కార్ ముని రత్నం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఎస్వీయూలో హిందీ జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ హిందీ విభాగం ఆధ్వర్యంలో 'హిందీ దివస్ సందర్భంగా 'హిందీ సప్తహ్–'హిందీ భాష: వర్తమాన సమయ్ కీ చునౌతియా ఔర్ సంభావనాయే ' అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ ఆర్ట్సుకాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారు హిందీ నేర్చుకోవడం వలన మంచి అవకాశాలు వస్తాయన్నారు. దక్షిణ భారతీయులం మన మాతృభాషతో పాటు, హిందీ భాషపై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రియ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నారాయణ రాజు, అన్నమలై యూనివర్సిటీ ప్రొఫెసర్ జగన్నాథ రెడ్డి, హిందీ విభాగపు అధిపతి ఆచార్య నారాయణ, డీన్ ప్రొఫెసర్ మురళీధర్, వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టాక్సీ డ్రైవర్స్‌తో పోలీసుల అవగాహన సమావేశం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నిమిత్తం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ పోలీస్ అధికారులు నగరంలో పనిచేస్తున్న టాక్సీ డ్రైవర్స్ తో ప్రత్యేక అవగాహన సమావేశం శనివారం తిరుపతి లోనిర్వహించారు. టాక్సీ డ్రైవర్స్‌ను ఉద్దేశించి ట్రాఫిక్ డీఎస్పీ రామకృష్ణాచారి, ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం, వెస్ట్ డీఎస్పీ ప్రసాద్, సీఐ శ్రీనివాసులు (ఈస్ట్), సీఐ ఎ.సంజీవ్‌కుమార్, సీఐ భాస్కర్ నాయిక్, సీఐ సుబ్బారామిరెడ్డి, ఎంవిఐ, రైల్వే సీఐ ఆశీర్వాదం, విజిలెన్స్ ఏవీఎస్ఓ, ఎస్ఐలు ట్రాఫిక్ ఈస్ట్ తదితర అధికారులు విష్ణు నివాసంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలకు బ్రహ్మోత్సవాల సమయంలో దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తిరుమలకు వచ్చే దృష్ట్యా, టాక్సీ డ్రైవర్స్ అందరూ భక్తులను మర్యాదపూర్వకంగా, నిజాయితీగా వ్యవహరించాలని, అధిక డబ్బులు వసూలు చేయరాదని, అనుచిత ప్రవర్తన చేయరాదని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్‌ను కచ్చితంగా పాటించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకరించాలన్నారు.



## హెచ్వీడీఎస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిన్నారి దొడ్డి గ్రామంలో రెస్కోవాలి సహకారంతో హెచ్విడిఎస్ ట్రాన్స్ఫర్‌ను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు బసవరాజ్ శరవణ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ పివి నాగరాజు పంచాయతీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి రఘుపతి జయరాం గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆక్విన్ కార్పోరేట్ సంస్థ విద్యార్థులకు స్కూలు బ్యాగులను పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** బెంగళూరుకు చెందిన ఓ కార్పోరేట్ సంస్థ ప్రతినిధులు శనివారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు స్కూలు బ్యాగులను పంపిణీ చేశారు. మండలంలోని సొన్నేగానిపల్లె పంచాయతీ నాయనపల్లి, కెనమాకులపల్లి పంచాయతీ బడుగుమాకులపల్లి ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వీటిని అందజేశారు. తమ సంస్థ సామాజిక బాద్యత కార్యక్రమంలో భాగంగా వరుసగా నాలుగవ ఏట మొత్తం 324 మంది స్థానిక విద్యార్థులకు బ్యాగులను అందిస్తున్నట్టు కంపెనీ ప్రతినిధులు జీఎం.అశ్వత్ బాబు, జేఎం కృష్ణమూర్తిలు తెలిపారు.



## స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమంను గ్రామపంచాయతీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాళ్ళబూదుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి సింగిల్‌యూస్ ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు ప్లకార్డులు చేత పట్టి నినాదాలు చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు గ్రామం లోని దుకాణదారులు రీ యూస్డ్ ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో నాయకులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కే వై శివ శంకరయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయ బృందం, తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్ మనీ, రెస్కో డైరెక్టర్ బసవరాజు, టిడిపి పార్టీ ప్రెసిడెంట్ జయరాజు, కుమార్, ఎం ఆర్ నారాయణ, మురళి, గోపినాథ్,సురేష్ మరియు టిడిపి పలువురు నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వెంకన్న సంపదను దోచుకున్న జగన్ గ్యాంగ్ :ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాఫియా డాన్‌లకు చిరునామాగా మార్చి గనులు, భూములు, అడవులు వంటి ప్రకృతి సంపదను దోచుకున్నది చాలదన్నట్లు తిరుమల వెంకన్న సంపదను కూడా జగన్ గ్యాంగ్ దోచుకున్నారని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ ఆశీస్సులు, నాటి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మా రెడ్డి అండదండలతో తిరుమల పరకామణిలో దొంగలు పాగా వేసి కోట్ల సొత్తు కొల్లగొట్టారు. ఈ డబ్బు రియల్ ఎస్టేట్లో పెట్టుబడులు పెట్టారు. ఇందులో వాటాలను తిరుపతిలో భూమన నుంచి తాడేపల్లి ప్యాలెస్ వరకు అందాయని నిందితులే చెబుతున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఎంతో నమ్మకంతో కట్టిన ముడుపులు, హుండీలో వేసిన కానుకలు వందల కోట్లు రవికుమార్ దోచుకుని వెళ్లినప్పుడు టిటిడి చైర్మన్‌గా ఉన్న భూమన కరుణాకర్ రెడ్డి. అతని మనుషులు ఏకంగా ఈ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేయడానికి ప్రయత్నించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అధికారం అండతో జగన్ గ్యాంగ్ శ్రీవారికి చేయని అపచారం లేదు. భక్తులు మహా ప్రసాదంగా భావించే లడ్డూని కల్తీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, పట్టణ కార్య నిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,మణి,సంజాకుల మురళీకృష్ణ, కృష్ణమూర్తి, మురళీ నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా మెగా కార్పోరెట్ క్రికెట్ పోటీలు

### మెన్ అఫ్ ది మ్యాచ్‌గా కె.శంకర్ నాయక్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తారకరామా స్టేడియం వేదికగా మెగా కార్పోరెట్ క్రికెట్ పోటీలు హోరా హోరీగా జరిగాయి. శనివారం జరిగిన మ్యాచ్‌లో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, ఎస్వీ యూనివర్సి టీ జట్లు తలపడ్డారు. ఇందులో 20 ఓవర్లకు సంస్కృత విశ్వవిద్యాలయం జట్టు 167 పరుగులు చేసింది. శంకర్ నాయక్ 75 పరుగులు, సంతోష్ 41 పరుగులతో రాణించారు. తదుపరి వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జట్టు 101 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. బౌలింగ్ లో సంస్కృత విశ్వవిద్యాలయ జట్టు ఉత్తమ ప్రదర్శన కనపరచారు. 75 పరుగులుచేసిన శంకర్ నాయక్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ సాధించారు. విజయం సాధించిన సంస్కృత విశ్వవిద్యాలయ టీమ్‌ను వైస్ చాన్సలర్ పోఫెసర్ జి.యస్.ఆర్. కృష్ణమూర్తి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ యస్.దక్షిణా మూర్తి, ప్రొఫెసర్ సతీషా అభినందించారు. ఈ పోటీలలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఫైనల్‌కు చేరుకుంది. విజయం సాధించిన ఎస్వీ యూనివర్సిటీ జట్టు సెమీ ఫైనల్‌కు చేరుకుంది.




## అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బోధన, పరిశోధనలో నైపుణ్యం పెంపు కోసం అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవలసిన అవసరం ఉందని కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి.వెంకట కృష్ణ తెలిపారు. పద్మావతి మహిళా వర్సిటీలో వారం రోజులు పాటు చేపట్టిన క్వాంటం కంప్యూటింగ్, సాంకేతికతలలో తాజా పరిణామాల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శనివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు చిత్తూరులోని అమరరాజ గ్రోత్ కారిడార్ ను సందర్శించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొ వి.సారిత అకడమిక్ లెర్నింగ్, వాస్తవ ప్రపంచ అన్వయాల మధ్యనున్న అంతరాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. ముగింపు కార్యక్రమంలో అకడెమిషియన్లు, అధ్యాపకులు వివిధ సంస్థల నుండి వచ్చిన అధ్యాపకుల ఉత్సాహపూర్వక భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. అనంతరం హాజరు, అంచనా, ఆర్టికల్ సమ్మరీ సమర్పణ, రిఫ్లెక్టివ్ జర్నల్, పరిశ్రమా సందర్శన రిపోర్ట్ వంటి ప్రమాణాలను పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.



## రైల్వే నిర్వహణపై ప్రాక్టికల్ అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెకానికల్ వ్యవస్థలు రైల్వే నిర్వహణ కార్యకలాపాలపై ప్రాక్టికల్ అవగాహన అవసరమని కళాశాల డైరెక్ట్ ప్రొఫెసర్ పి.మల్లికార్జున, డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ డా. పి.స్నేహలత అన్నారు. దక్షిణ మధ్య రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్‌ను విద్యార్థులు శనివారం సందర్శించారు. క్యారేజ్ ఓవర్‌హాల్, బోగీ అసెంబ్లీ, వీల్సెట్ రీకండిషనింగ్, వెల్డింగ్ కార్యకలాపాలు వంటి అనేక విభాగాలను పరిశీలించారు. మెటీరియల్ హ్యాండ్లింగ్, ఆటోమేషన్, క్వాలిటీ కంట్రోల్ వంటి ప్రక్రియలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన ఏర్పడిందన్నారు. హైడ్రాలిక్ ప్రెస్‌లు, సిఎన్సి యంత్రాలు, నాన్–డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతుల ప్రదర్శనలు విద్యార్థులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. దీని ద్వారా మెకానికల్ ఇంజినీరింగ్ సూత్రాలు వాస్తవ ప్రపంచంలో ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం విద్యార్థులకు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలోడా.వి. జ్యోత్స్న కల్పన, డా. పి. శ్రీనివాస్ రావు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

### సర్పంచ్ యశోద



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఇంటిలోని మహిళల ఆరోగ్యంతో ఆ కుటుంబ ఆరోగ్యం ముడిపడి ఉన్నదని డాక్టర్ కుసుమ అన్నారు. చంద్రగిరి మండలం కొత్త శానంబట్ల గ్రామంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిగా సర్పంచ్ యశోద పాల్గొన్నారు.డాక్టర్ కుసుమ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిబిరంలో ప్రజలకు వైద్య సిబ్బంది అనేక పరీక్షలు చేసి అవసరం అయిన వాళ్లను మెరుగైన వైద్యం కొరకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చంద్రగిరికి పంపించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడమైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ కుసుమ, డాక్టర్ శిరీష, సూపర్వైసర్ వాసుదేవరెడ్డి, శ్యామల, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, స్వప్న, ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్తలు సరస్వతి, తులసి, అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

## చెక్కునత్తం హరిజనవాడలో ప్రజల సమస్యలు తెలుసుకున్న తహసీల్దార్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ పరిధిలోని హరిజనవాడలో తహసీల్దార్ ప్రత్యక్ష పర్యటన నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలు, ప్రజల అవసరాలు గురించి వివరాలు సేకరించారు. తహసీల్దార్ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, తాగునీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలు, రహదారి మరమ్మత్తులు, విద్యుత్ లైన్ల సమస్యలు, గృహాల వద్ద రక్షణ గోడలు, మురుగు నీటి తొలగింపు వంటి అంశాలను తెలుసుకున్నారు. గ్రామప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, స్థానిక నాయకులు మునిరత్నం, బాలు, వెంకటాచలం, రమేష్, వినోద్ పాల్గొన్నారు. ప్రజల అభ్యర్థనలను సంబంధిత శాఖలకు చేరవేసి త్వరితగతిన పరిష్కారం కాబట్టే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు అధికారుల ఈ పర్యటనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ సమస్యలకు పరిష్కారం త్వరగా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన మండల నాయకులు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు మండల నాయకులు శనివారం సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలోని కొలమాసనపల్లి పంచాయతీ సాకేవూరు గ్రామానికి చెందిన రామూర్తి నాయుడుకు పట్టణంలోని రాధాబంగ్లాలో గల వారి స్వగృహంలో ఇటీవల కాలంలో భారీ దొంగతనంజరిగింది. దీంతో పట్టణంలో ఈవిషయం చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్థానిక పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో పాటు ఎమ్మెల్యేకు తన గోడును విన్నవించుకున్నాడు. దీంతో దొంగతనం కేసులను చాలెంజింగ్‌గా తీసుకొని వెంటనే పరిష్కరించాలని పోలీసులను ఎమ్మెల్యే ఆదేశించడంతో పాటు బాధితునికి న్యాయం జరిగేలా చూస్తామని అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఇలా ఉండగా ఐదు రోజులు ముందు దొంగతనానికి పాల్పడిన నిందితున్ని పోలీసుల అరెస్టు చేసి సొరీ సొత్తును రికవరీ చేశారు. దీంతో బాధితుడు స్థానిక ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి చూపించిన చొరవను అభినందిస్తూ మండల నాయకులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, స్వతంత్ర బాబు తదితరులున్నారు.



## మెకానిక్ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిసాయం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స పొందుతున్న మెకానిక్ దామోధర్రెడ్డికి తిరుపతి టూవీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో టూ వీలర్ మెకానిక్ వృత్తి చేపడుతున్న దామోదర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న అసోసియేషన్ నేతలు మెకానిక్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు ప్రభు, సహాయ కార్యదర్శి తేజా రెడ్డి, కోశాధికారి బాబు, కమిటీ ఇన్చార్జి కేశవ ఉన్నారు.



## అనధికారిక భవన నిర్మాణాలపై చర్యలు చేపట్టండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో అనధికారిక భవన నిర్మాణాలను ప్రారంభ దశలోనే అడ్డుకుని శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. నగరంలో అనధికారిక భవన నిర్మాణాలు, తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది తో శనివారం సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనధికారిక భవన నిర్మాణాలను ఆయా వార్డుల్లోని కార్యదర్శులు పరిశీలించి మొదటి దశలోనే నిలుపుదల చేయాలని, అనధికారిక లేఅవుట్లు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సచివాలయ కార్యదర్శులు వార్డుల్లో ఎక్కడైనా అనుమతులు లేని భవన నిర్మాణాలు జరిగితే ఆ కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేని నిర్మాణాలు తొలగించే సమయంలో మీకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నగరంలో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఎక్కువవుతున్నాయని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమతులు ఉన్నా ప్రజలకు ఇబ్బందికరంగా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. ఫైల్స్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అడ్వర్టైజ్మెంట్ పన్నులు త్వరగా వసూలు చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో అందరూ నిబద్ధతతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ ఖాన్, ఏసిపి లు మూర్తి, మధు, సర్వేయర్ కోటేశ్వర రావు, మేనేజర్ హాసీమ్, టిపిఒ వంశీ, సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్





**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలసి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి పౌరుడి మౌలిక బాధ్యత అని, స్వచ్ఛత లేకుండా ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఇళ్లనుంచి వీధుల దాకా పరిశుభ్రతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీగా సాగిన అనంతరం కాలేజ్ ప్రాంగణంలో మూడు వందల మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు చూపిన ఉత్సాహాన్ని ఆయన అభినందించారు. పరిశుభ్రమైన వాతావరణంతో పాటు పచ్చదనం పెంపొందించుకోవడం కూడా సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని, వారు స్వచ్ఛతను అలవాటు చేసుకుంటే భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం అందించవచ్చని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు స్వయంగా నిర్వహించిన శుభ్రతా కార్యక్రమాన్ని పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న రాజ్, మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, కుప్పం అధ్యక్షులు రాజగోపాల్, గుడిపల్లి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కడ సభ్యులు రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేశ్వర, క్లస్టర్ ఇంచార్జులు, మాజీ ఎంప్టీసీ వేణు, గిరి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, మున్సిపల్ అధికారులు, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దేశం గర్వించదగిన ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడీ

### అక్టోబర్ రెండో తేదీ వరకు సేవ సామాజిక కార్యక్రమాలు
### జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం గర్వించదగిన ముద్దుబిడ్డ అని భారతీయ జనతా పార్టీ జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు అన్నారు.బిజేపి చంద్రగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షులు కాకి మాను మునిరాజు అధ్యక్షతన రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగినది. జన హృదయ నేత భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చంద్రగిరిలో రక్తదాన శిబిరం కార్యక్ర మంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టి నటువంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయికి తీసుకువెళ్లి ప్రజలకు తెలియజేయాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకట ముని,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సుబ్రమణ్యం యాదవ్,జిల్లా బిజెపి కార్యదర్శులు కాయం హరినాథ్ రెడ్డి,శ్రీధర్ బాబు, జిల్లా సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సునీల్ కుమార్ యాదవ్,బిజెపి సీనియర్ నాయకులు మునిగంగి రెడ్డి, మండల నాయకులు టివిపి ప్రసాద్, మహిళా మోర్చా నాయకులు ప్రశాంతి,ఇందు శేఖర్, దొరస్వామి, నరేష్ కుమార్ నాయుడు, కృష్ణ, పుష్పలత, మోహన్ రాజులు, పురుషోత్తం రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.





# చంద్రగిరిలో పెట్రేగిపోతున్న దొంగలు

## కాళ్లు చేతులు కట్టేసి.. కత్తి చూపి బెదిరించి... అందినంత దోచుకెళ్లిన చోరులు

## వరుస దొంగతనాలతో హడలెత్తుతున్న చంద్రగిరి మండల ప్రజలు



**చంద్రగిరి మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో నిఘా తగ్గిందా... అంటే జరుగుతున్న పరిశీలిస్తున్న నిఘా తగ్గినట్లుగా కనబడుతుంది. మండలంలో చోరులు పెట్రేగిపోతున్నారు. అందులో భాగంగా ఓ ఇంట్లోచోళులు చొరబడి యాజమాన్లను కాళ్లు చేతులు కట్టేసి కత్తిచూపి బెదిరించి అందిన దోచుకెళ్లిన ఘటన చంద్రగిరి మండలంలో సంచలనం చేసింది. వరుస దొంగతనాలతో చంద్రగిరి మండల ప్రజలు హడలెత్తుతున్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కాశి పెంట్ల గ్రామంలో నాగేశ్వరరావు ఇంట్లో గోడ ఎక్కి నలుగురు దుండగులు శుక్రవారం అర్ధరాత్రి దూకి ఇంట్లో ఉన్న నాగేశ్వరరావు దంపతులను కాళ్లు చేతులు కట్టేసి, అరిసితే, చంపుతామని బెదిరించి కత్తి చూపించి ఇంట్లో ఉన్న నగదు బంగారు దూసుకెళ్లారు. ఇంట్లో ఉన్న 70000రూ నగదుతో పాటు వెండి బంగారు దోచుకెళ్ళినట్లు బాధితులు చంద్రగిరి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. అయితే దొంగలు గోడ ఎక్కి దిగడం దోచుకు వెళ్లడం ఇంటికి ఆ మధ్య ఉన్న సీసీ కెమెరాలు రికార్డు కావడంతో సిసి ఫుటేజ్ ని బాధితులు నాగేశ్వరరావు పోలీసులకు అప్పగించారు. సిసి పుట్టేసింది పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దొంగతనం చేసిన దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### వరుస దొంగతనాలు..

చంద్రగిరి మండలంలో వరుస దొంగతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజుల క్రితం ఒకే రోజు మండలంలని రెడ్డివారిపల్లెలో దొంగలు చోరబడి అందినంత దూసుకెళ్లారు. అదేవిధంగా చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న దుకాణంలో పట్ట పొగలే ఓ యువకుడు చొరబడి 10000 రూపాయలు నగదును ఎత్తుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. ఇలాంటి దొంగతనాలు ప్రతిరోజు జరుగుతున్నాయి. దీంతో ప్రజలు రాత్రిపూట జాగారం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. తీవ్ర భయ బ్రాంతులకు గురి అవుతున్నారు.

### నిఘా తగ్గిందా ..

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో పోలీస్ నిఘా తగ్గిందా అంటే జరుగుతున్న దొంగతనాలు చూస్తే నిఘా తగ్గిందని తెలుస్తోంది. ఇక్కడ రెగ్యులర్ సీఐ లేకపోవడం నిఘా తగ్గిందని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. భాకరాపేట సిఐ చంద్రగిరి కి ఇంచార్జ్ కావడంతో ఆయనకు నాలుగు స్టేషన్లు ఉండడంతో భారం పెరిగింది. అదనపు భారంతో సీఐకు బాధ్యతలు ఎక్కువయ్యాయి. చంద్రగిరికి రెగ్యులర్ సిఐని నియమిస్తే కొంతవరకు రాత్రిపూట నిఘా పెంచి చోరీలు నివారించే అవకాశం ఉంది. అయితే పోలీసు ఉన్నతాధికారులు ఎంతవరకు స్పందిస్తారో వేచి చూడాలి మరి.



## రెండవ రోజు పెన్డౌన్ చేసిన దస్తావేజు లేఖరులు

**చంద్రగిరి మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విధానములో నూతన పద్ధతులను తీసుకురావడంతో ఆధార్ ఓటిపితో పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా డాక్యుమెంట్ రైటర్స్ స్టాంప్ వెండర్స్ చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా చంద్రగిరిలో రెండవ రోజు శనివారం కూడా పెన్డౌన్ కార్యక్రమాన్ని దస్తావేజు లేఖరులు చేపట్టారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు శిరీష్ కుమార్ రెడ్డి, గోపి, శ్రీను, చంగల్ రాయలు, భాస్కర్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా ఎస్పీను కలిసిన అడిషనల్ ఎస్పీ

**చిత్తూరు క్రైమ్ మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లా నూతన ఎస్పీ తుషార్ డూడి ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట పరిపాలనను మరింత బలోపేతం చేయడానికి తాను కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్తో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు భద్రత కల్పించేందుకు, చట్ట వ్యవస్థను సమర్ధవంతంగా అమలు చేయడానికి కట్టుబడి ఉంటానని అన్నారు. కొత్త ఎస్పీ నాయకత్వంలో జిల్లా పోలీస్ వ్యవస్థ మరింత సమర్ధవంతంగా ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.





## డీసీఎంఎస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాని

**చంద్రగిరి మేజర్ న్యూస్** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉమ్మడి చిత్తూరు జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు కుటుంబాన్ని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని శనివారం సాయంత్రం పరామర్శించారు. సుబ్రమణ్య నాయుడు చిత్రపటానికి పూలమాలనేసి నివాళి అర్పించారు.అనంతరం సుబ్రహ్మణ్యం నాయుడు కర్మ క్రియలకు సంబంధించిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కర్మ క్రియలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు కూడా అదే విధంగా చేయాలని కూటమి నాయకులను ఎమ్మెల్యే కోరారు. కర్మ క్రియల రోజున వర్షం వస్తే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేయాలని కూటమి నాయకులను ఎమ్మెల్యే నాని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో రుణాలు

**గుడిపాల,. మేజర్ న్యూస్** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని గ్రీమ్స్ పేట మేనేజర్ రఘుబాబు అన్నారు. శనివారం గుడిపాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులు,ఖాతాదారుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ అతి తక్కువ వడ్డీతో క్రాప్ లోనూ, ఇంటి లోనూ, స్వయం సహాయ గ్రూపులకు లోన్లు గోల్డ్ లోన్ వంటి వివిధ రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. డిపాజిట్ ఖాతాకు అధిక వడ్డీ రేట్లు ను అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ధనుంజయ, సీఈఓ పట్టాభి సిబ్బంది సెల్వం, జిత్తు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**పలమనేరు మేజర్ న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం నిర్వహించవలెనని ఆదేశించి ఉన్నారు. పలమనేరు పురపాలక సంఘం నందు 20వ తేదీ ఉదయం 9 గంటలకు గ్రీన్ ఏపీ కార్యక్రమమును పురస్కరించు కొని పురపాలక సంఘ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న వాతావరణ కాలుష్య దృష్ట్యా ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇండ్ల పరిసరాల యందు మొక్కలు విరివిరిగా నాటాలని తద్వారా కాలుష్యాన్ని తగ్గిస్తూ పర్యావరణ సమతుల్యత కాపాడగలమని తడి చెత్త- పొడి చెత్తను విడివిడిగా పారిశుధ్య కార్మికులకు అందించాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ అమలులో ఉన్నందున 120 మైక్రాన్ల కన్న తక్కువ మందముగల ప్లాస్టిక్ వాడకము నిషేధమని పట్టణ ప్రజలంతా ప్లాస్టిక్ సంచులకు బదులు బుట్ట సంచులను వాడాలని పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెప్మా సిబ్బందిచే నిర్వహిస్తున్న బుట్ట సంచుల దుకాణము నందు తక్కువ ధరకే విక్రయిస్తున్నామన్నారు. అనంతరం డిఎస్పి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, సీఐ మురళి మోహన్, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యుల ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయం వెనుక టీఎస్ అగ్రహారం సచివాల యం ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి దేగల ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ మొహిద్దిన్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, మెప్మా సి ఎం ఎం బాబా, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య, పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు సిద్దయ్య, ఏడవ వార్డు కౌన్సిలర్ విఆర్సి కుమార్, ఏరియా ఆసుపత్రి డెవలప్మెంట్ చైర్మన్ నాగరాజ్, పురపాలక సిబ్బంది, మెప్మా సీఓలు జగదీష్, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.




## కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో
# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే - 2025

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే హ2025 కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా విచ్చేసిన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, అనంతపురం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో ఆయన విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని, తల్లిదండ్రులు, విద్యాసంస్థ, విశ్వవిద్యాలయం పట్ల కృతజ్ఞత చూపాలని, తమ జ్ఞానాన్ని సమాజాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. ఇంజినీరింగ్ పట్టా పొందడం ఒక ఆరంభం మాత్రమే, కృషి, క్రమశిక్షణ, సృజనాత్మకతతో జీవన ప్రయాణం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆరంభంగా ఫౌండర్, చైర్మన్ డా. బి.సి. నాగరాజ్ డిక్లరేషన్ ఇచ్చి సెషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకలో డా. ఎన్. సునిల్ రాజ్ (వైస్ చైర్మన్), ఎన్. సాగర్ రాజ్ (సెక్రటరీ) ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్. బాస్కరన్, ఆర్‌డి డైరెక్టర్ హెూడ్–ఈసీఈ డా. జి.ఎన్. కొడండరామయ్య తదితరులు పాల్గొన్నారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.



## మహాజన సభ సమావేశం

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు ది బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ యొక్క51వ మహా జనసభ 21-9-25 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ది బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ ఆవరణమునందు మహాజన సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జనతా బజార్ అధ్యక్షులు ఆర్. వి బాలాజీ తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
## స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ ఆరోగ్య శిబిరం...

తవణంపల్లె : శనివారం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంగంపల్లె గ్రామంలో స్వస్థ్ నారీ%–%సశక్త్ పరివార్ ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులు ఆరోగ్య పరంగా లబ్ధి పొందటానికి అనేక వైద్య సేవలు అందించబడ్డాయి. శిబిరంలో రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి పరిశీలనలు నిర్వహించబడ్డాయి. అంతేకాక తల్లీ–బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిషోర బాలికల ఆరోగ్య తనిఖీలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, సికిల్ సేల్ అనీమియా పరీక్షలు, ఆయుష్ సేవలు, టీకా కార్యక్రమాలు, అలాగే మానసిక వైద్య సేవలపై సలహాలు అందించడం జరిగింది. ఈ శిబిరంలో డాక్టర్ మోహన వేలు , డాక్టర్ ప్రియాంక , కమ్యూనిటీ హెల్త్ అధికారి జ్ఞాన శేఖర్ , ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఏం.ఎల్.హెచ్.పిలు%–%ఏ.ఎన్.ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్. రాజేశ్వరమ్మ, గ్రామ పెద్దలు కూడా పాల్గొని, గ్రామ ప్రజలకు ఆరోగ్య పరంగా తగిన సూచనలు అందించారు. గ్రామస్తులు ఈ శిబిరం ద్వారా తమ ఆరోగ్య పరిస్థితులను సమగ్రంగా తెలుసుకోవచ్చు. కార్యక్రమ నిర్వాహకులు ఇలాంటి శిబిరాలను గరిష్టంగా ఉపయోగించుకోవాలని, ఆరోగ్య సమస్యలు ముందస్తు జాగ్రత్తతో గుర్తించుకోవాలని ప్రోత్సహించారు. ఈ శిబిరం గ్రామాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో కీలకపాత్ర వహించిందని అధికారులు తెలిపారు.



## మనసును వర్తమానంలో ఉంచుకున్నవాడే యోగి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎవరైతే ధ్యానం జ్ఞానంతో మనసును వర్తమానంలో ఉంచుకుంటోరో వారు యోగి అని, అలాంటి ధ్యాన జ్ఞానం పొందిన వారు ఆధ్యాత్మిక జీవనం దైవ కృపకు పాత్రులవుతారని పలువరు వక్తలు పిలుపు ఇచ్చారు. ప్రపంచ శాంతిని కోరుతూ పీఎంసీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో చేపట్టిన ధ్యాన మహాయజ్ఞం శనివారంతో ఐదవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా సామూహిక అఖండ ధ్యానం నిర్వహించారు. పిరమిడ్ ఆస్థాన విద్యాంసులు గణేష్ బృందం ప్రదర్శించిన అఖండ సంగీత నాద ధ్యానం ఆకట్టుకుంది. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు సీనియర్ పిరమిడ్ మాస్టర్ వీరరాఘవరావు పిరమిడ్ స్పిరుచ్యువల్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కరెడ్డి, పీఎస్ఎస్ఎం తిరుపతి జిల్లా అధ్యక్షుడు కంచి రఘురాం, ధ్యాన మహాయజ్ఞం వైస్ చైర్మన్ సంగీతబాబు, బ్రహ్మర్షి ప్రేమనాథ్ ఉపన్యసించారు. ధ్యాన విశిష్టతను, పిరమిడ్ ప్రత్యేకతను గురించి వివరించారు. ధ్యానిగా పత్రీజీ అందించిన సేవలు కొనియాడారు. మానవ జీవన పరిపూర్ణతకు ధ్యానం చక్కటి మార్గదర్శకమని, నాటి మహర్షుల నుంచి నేటి ధ్యానుల వరకు అందరూ తమ ధ్యాన జ్ఞానంతో చాటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ధ్యాన సాధనతో ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొంది సుఖవంతమైన జీవితాన్ని పొందాలని కోరారు. అనంతరం పత్రీజీపై రూపొందించిన పాటల ఆలాపన శ్రవణానంతకరంగా సాగింది. ఈ ఏడాది మహేశ్వర మహా పిరమిడ్లో డిసెంబర్ 21 నుంచి 31 వరకు చేపట్టనున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ మహాయాగం బ్రోచర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు హన్మంతరావు, బాలకృష్ణ, దామోధరెడ్డి, శివప్రసాద్, మాధవి, ధ్యానులు, పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతుందని మండల వైద్యాధికారి భువనేశ్వరి అన్నారు. కార్వేటినగరం మండలం, సిడి కండ్రిగ పంచాయతీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి ఉద్యోగులు కలిసి లిస్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లి కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి మహిళలను వైద్య పరీక్షలు చేసి ఆహారం, ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జాగ్రత్తలు సలహాలను సూచించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి ఉద్యోగులు ఏర్పాటు చేసిన వివిధ రకాల వంటకాలను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు వారి ఆరోగ్యంతో పాటు బిడ్డ ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఇటువంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, వంటకాలను రుచి చూసి అంగన్వాడి ఉద్యోగులను అభినందించి



కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు గ్రామస్తులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మహాలయ అమావాస్య పితృతర్పణం సంతోష్కరం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా పుత్తూరు. నగరి. వడమాల పేటకపిలేశ్వర స్వామి ఆలయంలో కపిలేశ్వర పురోహిత సంఘం మరియు శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయం, చంద్రగిరి, తొండవాడలో దేవేంద్ర థియేటర్ శివాలయంలో, తొండవాడలో తదితర ప్రాంతాల్లో పితృదేవోతాది తపనాలు కార్యక్రమం నిర్వహించబడతాయి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, తిరుపతి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధికార ప్రతినిధి శ్రీ బాలాజీ శర్మ తెలిపారు.. ఈ మహాలయ అమావాస్య రోజున పితృదేవతాకు తర్పణం చేయడం ద్వారా వారికి పితృ సంతోషం కలుగుతుంది, అలాగే సద్గతి ప్రాప్తి కలుగుతుంది. ఆ రోజున మనమందరం కూడా తర్పనాది కార్యక్రమాలు చేయడం ద్వారా మనకు మరియు పితృదేవతలకు చాలా మంచిది మన ప్రాంతంలో మామూలుగానే సంక్రాంతి పండగ రోజున జరుపుతాము అది ఆనవాయితీ... కానీ శాస్త్ర ధర్మ ప్రకారంగా పితృపక్ష కాల మందు అంటే భద్రత శుక్ల పక్షం అంటే పౌర్ణమి తర్వాత పౌర్ణమి నుండి



అమావాస్య వరకు భాద్రపద బహుళ పాడ్యమి నుండి అమావాస్య వరకు ఈ మధ్య 15 రోజులను మహాలయ పితృపక్షాలు అంటారు. ఆ రోజులలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో విశేషంగా అమావాస్య అంటే విశేషమైనటువంటి రోజు ఈ అమావాస్య కనుక అందరూ కూడా తిలతర్పణాధి కార్యక్రమాలు చేయండి చాలామంచిది. అలాగే బ్రాహ్మణులకు భోజనానికి సరిపడా స్వయంపాక ధర్మాలు చేయండి.. పితృదేవతల అనుగ్రహం పొందండి ప్రతి ఒక్కరిని కోరుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని బ్రాహ్మణ పురోహితులందరూ మీ అందరి పితృదేవతల తల తర్పణాధి కార్యక్రమంలో నిర్వహించుకొనుటకు వీళ్ళు గా ఉంటుందని మీకు సమాచారం తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా ఈ అమావాస్య ఎంతో పవిత్రమైన దినమని పేర్కొన్నారు.

## తవణంపల్లి లో దివ్యాంగుల విద్యార్థుల కోసం మెడికల్ అసెస్మెంట్ క్యాంప్...

**తవణంపల్లి మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని పూతలపట్టు, బంగారుపాళ్యం, ఐరాల, తవణంపల్లి, యాదమరి మండలాలకు చెందిన దివ్యాంగ విద్యార్థుల కోసం శనివారం తవణంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నియోజకవర్గస్థాయి మెడికల్ అసెస్మెంట్ క్యాంపు నిర్వహించబడింది. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో, అలిమ్కో క్యాంప్ వైద్యుల సహకారంతో ఈ శిబిరం జరగగా, నడవలేని పిల్లలు, వినికిడి లోపం ఉన్న వారు, చూపు లేని వారు, బుద్ధి మాంద్యం ఉన్న విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీమోహన్ హాజరై, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పథకాల గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. అలిమ్కో వైద్యులు డాక్టర్ రూప తివారి, ప్రియా వర్మ నేతృత్వంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమయ్యే దివ్యాంగ ఉపకరణాలపై ప్రపోజల్స్ సిద్ధం చేశారు. వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు తదితర సదుపాయాలు అందజేయడానికి చర్యలు ప్రారంభమయ్యాయి. సమగ్ర శిక్ష ఏపీసీ వెంకటరమణ మాట్లాడుతూ..., "ఇంతవరకు జిల్లాస్థాయిలో మాత్రమే శిబిరాలు నిర్వహించేవాళ్లం. ఈసారి మాత్రం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక మెడికల్ అసెస్మెంట్ క్యాంపులు ఏర్పాటు చేశాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు, ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి భారత్ మధు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మరియు మండల అధ్యక్షుడు వెంకట చౌదరి, సహిత విద్య కోఆర్డినేటర్ జగ్గు మధు, ఎంఈఓ-1 ప్రేమలత, ఎంఈఓ-2 మోహన్ రెడ్డి, బంగారుపాళ్యం ఎంఈఓ నాగేశ్వరరావు, హెడ్‌మాస్టర్ వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.